17
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 16 ఏప్రిల్ 2024 | పేజీలు 11

చిత్తూరు నియోజకవర్గాన్ని

# స్మార్ట్ సిటీగా చేయడమే నా లక్ష్యం

## చిత్తూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్



ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేస్తున్న గురజాల తదితరులు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**
చిత్తూరు నియోజకవర్గాన్ని స్మార్ట్ సిటీ గా చేయడమే తన లక్ష్యమని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు సోమవారం నగరం లోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంలో టిడిపి జనసేన బీజేపీ జిల్లా పార్టీల నేతలతో కలిసి రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోను ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, జనసేన అసెంబ్లీ కన్వీనర్ దయారాం, మాజీ మేయర్ కటారి హేమలత,

మిగతా 3 లో

రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనపై

# కఠిన చర్యలు-జిల్లా ఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా ఎస్పీ వివిఎస్ మణికంఠ చందోలు హెచ్చరించారు. జిల్లాలోని గంగాధర్ నెల్లూరు పోలీస్ స్టేషన్ను సోమవారం ఎస్పీ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు.

మిగతా 3 లో

# నగరాన్ని అభివృద్ధి చేసిన అభినయకే మా ఓటు

**వైసీపీని విమర్శించడానికి ప్రతిపక్షాలు ... ప్రచారంలో వింత ప్రవర్తనతో కూటమి నేతలు నవ్వుల పాలు**

**ప్రచారంలో ప్రజలను ఓట్ల వేయాలని అడగాలన్న కనీస స్పృహ లేదు... ప్రచారంలో భూమనకు ప్రజలు భరోసా**



భూమనకు హారతితో స్వాగతం పలుకుతున్న స్థానికులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**
ఎన్డీఏ కూటమినేతలు ప్రచారంలో వైసీపీని విమర్శించాలని ప్రయత్నిస్తున్నారే తప్ప తమకు ఓటు వేయాలని అడగాలన్న కనీస స్పృహ లేని నాయకులను ఏమనాలో వారి విజ్ఞప్తికే వదిలేస్తున్నానని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. 3వ డివిజన్ పరిధిలో సోమవారం కార్పొరేటర్ తమ్ముడు గణేష్ ఆధ్వర్యంలో అలాగే 5, 6, 7 డివిజన్లో టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్ పుల్లూరు అమరనాథ రెడ్డి, నాయకుడు చిమటా రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన ఇంటింటా ఎన్నికల ప్రచారన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికి అడుగ డుగునా మంగళ హారతులిస్తూ స్వాగతించారు. తమ జీవితంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందుకోలేదని, తిరుపతిలో ఇంత అభివృద్ధి ఎన్నడూ చూడలేదని చెబుతూ. ఇందుకు కారణమైన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని, భూమన అభినయ్ కే ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని భూమన సమక్షంలో ప్రకటించారు. భూమన అభినయ్ విజయంతోనే తిరుపతికి ఉజ్వల భవిష్యత్ ఉందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూముల కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ

మిగతా 2 లో

# తలారివెట్టు,కల్లివెట్టులో జోరుగా వైసీపీ ప్రచారం



వివరాలు 3 లో

# వేణుంబాకలో పారిశుద్ధ్య లోపం..



వివరాలు 4 లో

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే

# మూతబడ్డ షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తాం

**రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి**



వివరాలు 4 లో

# చంద్రగిరిలో చెవిరెడ్డిని నమ్మే పరిస్థితి లేదు

## వైసీపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం ... ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని



తనకు ఓటు వేయాలని అవ్వను అభ్యర్థిస్తున్న పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**
వైసీపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, పంచాయతీల పరిస్థితి అయితే మరీ దారుణమని చంద్రగిరి కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పాకాల మండలం, సామిరెడ్డిపల్లి, బండపాకాల, కోనపరెడ్డిపల్లి, తోటపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, యువకులు ఆయనకు గజమాలలతో సత్కరించగా మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటా తిరుగుతూ కూటమి అధికారంలోకి

మిగతా 2 లో

# ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలు వాహనాల ద్వారా నిర్వహించే ప్రచారంలో ఎక్కువ శబ్దాలు చేస్తున్న వాహ నాలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలె క్టరేట్ లోని సమావేశం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ 172 చిత్తూరు నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ.బి.పుల్లయ్య తో కలసి 2024 సార్వత్రిక ఎన్నికల ని ర్వహణకు సంబంధించి ఆర్ ఓ లు, ఏ ఆర్ ఓ లు వివిధ రకాల నోడల్ అధికారులు ఎన్నికల్లో నిర్వహించవలసిన వివిధ వివిధ అంశాలపై నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతి థిగా పాల్గొన్నారు.

**బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జయంతి వేడుకలు** వివరాలు 3 లో

## నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు



**పెనుమూరు,మేజర్‌న్యూస్:**మండలంలో నాటుసార తయారీ స్థావరాలపై పెనుమూరు పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. పెనుమూరు ఎస్ఐ లోకేష్ కథనం మేరకు వివరాలను ఇలా ఉన్నాయి.పోలీసుల రహస్య సమాచారం మేరకు పెనుమూరు మండలం కామ చిన్నయ్య పల్లి ప ంచాయతీ పరిధిలోని విట్టూరు గ్రామ సమీ పంలోని ఓ మామిడి తోపులో నాటు సారా త యారీ చేస్తున్నట్లు సమాచారం మేరకు పోలీసు బృ ందం సోమవారం ఉదయం స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారాను, సారా తయారీ 500 లీటర్ల ఊట, సామాగ్రిని ధ్వ ంసం చేయడం జరిగింది అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలో మేరకు మండలంలో ఎక్కడైనా నాటుసార తయారీలో నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులు సమాచారం అందించాలని మండల ప్రజలను కోరారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండ మల్లేశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలో అరుణ గిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మ ల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అభిషేక పూజలు వైభవంగా జరిగాయి. స్వామి వారికి పాలా భిషేకం అనంతరం ప్రత్యేకంగా అలంకరిం చి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భ క్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించు కు న్నారు. భక్తులకు కార్యనిర్వహకులు తీర్థ ప్రసా దాలను అందజేశారు.

# విచక్షణ లేని మూర్ఖులు బాబు, పవన్

### సీఎంపై దాడిలో వ్యంగస్త్రాలు కూటమికి తగదు ... వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నేతలు ధ్వజం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అధికారం కోసం అర్రులు చాస్తూ కరుడు గట్టిన తీవ్రవాదుల్లా మానవత వీక్షణ లేని చంద్రబాబు, పవన్ కల్యాణ్, కూటమి నేతలు సీఎం జగన్ పై జరిగిన దాడి పట్ల వ్యాంగాస్త్రాలతో రాజకీయం చేయడం దుర్మార్గమని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే అజయ్ కుమార్, పసుపులేటి సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి కుట్ర నేతల నీచరాజకీయాల తీరును తీవ్ర స్థాయిలో ఖండిస్తూ మండిపడ్డారు. సుదీర్ఘ రాజకీయ అనుభం అంటూ ప్రగల్భాలు పలికే చంద్రబాబు, సీఎం జగన్ జరిగిన దాడిపై కనీస సానుభూతిని ప్రకటించక వ్యగ్యమైన వ్యాఖ్యాలు చేయడం వారి వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో ఏనాడు ప్రజల కోసం పోరాటం చేయకపోగా ప్యాకేజీ కోసం రాజకీయం నడిపే పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జరిగిన దాడిపై వ్యంగ్యంగా మాట్లాడుతూ ఎన్నికలొచ్చినప్పుడే రాళ్ల బూటకం వస్తాయని మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటున్న ముఖ్యమంత్రి వద్ద అంత వైద్య బృందాలు ఎందుకని టీడీపీ నేత నెల్లూరు వెంకటరమణారెడ్డి వ్యాఖ్యానించడం, దెబ్బతగిలితే సీఎం జగనే రక్తాన్ని తొడుచుకోవడమేంటని టీడీపీ నేత పట్టాభి చౌకబారు వ్యాక్యాలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శమ న్నారు. ప్రధాని మోదీ సైతం సీఎం జగన్ పై దాడి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ స్పందించారని, అయితే అధికార దాహంతో రగిలే కూటమి కుట్రదారులు కనీసం మా నవత్వాన్ని చూపక దుర్మార్గపు వ్యాఖ్యాలతో హేళన చే యడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శన మన్నారు. ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా నిత్యం కక్షసాధింపు చర్యలతో రెచ్చగొట్టే రాజకీయాలు నడిపే కూటమి నేతలు బాబు, పవన్ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇక తిరుపతిలో ఎన్నికల దగ్గరపడే కొద్దీ డ్రామా ఆర్టిస్టులు పెట్టేకుతున్నారని, తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టి రాజకీయ లబ్ది పొందాలని కూటమి నేతల వ్యవహారశైలి సాగుతోం దన్నారు. ఆరిపోయే ఆరణి శ్రీనివాసులను జాకీ వేసి లేపే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి మార్గదర్శకుడైన అభినయ్ రెడ్డి పట్ల హోరెత్తుతున్న జన ప్రవాహంతో ఆరణి శ్రీనివాసులు ఆరిపోక తప్పదని స్ప ష్టం చేశారో. యువజన విభాగంనేతలువంశీ,కార్తీక్ పాల్గొన్నారు.

# చంద్రగిరిలో చెవిరెడ్డిని నమ్మే పరిస్థితి లేదు

వస్తే చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. పంచాయతీలలో సర్పంచ్ లు అధికారాలు పూర్తిగా కోల్పోయారని తెలిపారు. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే పంచాయతీలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రెండు సార్లు గెలిచి 4 పదవులు ఉన్నా నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడింది ఏమి లేదన్నారు. కోట్లు రూపాల సహజ సంపదను కొల్లగొట్టి రెండు జిల్లాలు దాటి వెళ్లిపోయారని విమర్శి చారు. ఎమ్మెల్యే కుటుంబ పాలనతో ఆ పార్టీ నేతలే ఇబ్బందులు పడుతున్నారని, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు న్యాయం చేయలేని వ్యక్తికి ప్రజలు సమస్యల పరిష్కారానికి ఇంకేం చేస్తారని ప్రశ్నించారు. తుడా నిధులు కుంభకోణం బయటపడుతుందనే ఉద్దేశంతో ఆర్టీఐ యాక్ట్ ద్వారా సమాచారం కోరిన తిరస్కరించారని పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే తుడా కుంభకోణం పై కమిటీ వేసి నిజానిజాలు నిగ్గు తేల్చుతామని స్పష్టం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు.

# నగరాన్ని అభివృద్ధి చేసిన అభినయకే మా ఓటు

మమ్మల్ని విమర్శించడమే చంద్రబాబు పవన్ కూటమి నేతలు పనిగా పెట్టుకున్నారన్నారు. తిరుపతిలో జనసేన టీడీపీ బీజేపీ నాయకులు వింత ప్రవర్తనతో నవ్వొస్తుందన్నారు. ప్రచారంలో ఓట్లు అడగకుండా విమర్శలు చేస్తున్నారని, గెలిస్తే ప్రజలకు ఏమి చేస్తామో అనే విషయం చెప్పలేకపోతున్నారని విమర్శించారు. ఎంత సేపూ నన్ను, నా కుమారుడును తిట్టడానికే వాళ్ల సమయాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు. మేము వేసిన రోడ్లలో పొలాలను తిరిగి ప్రజలకు ఇస్తామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంటే తిరుపతిలో ఉండే రోడ్లన్నీ తీసేస్తారా.? చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేయాలని చెప్పకపోగా... ప్రజా ప్రయోజనాల కోసం వేసిన రోడ్లను తొలగిస్తామని చెప్పడం వీళ్ళ నిర్వాకానికి వీళ్ళు ఆలోచనకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. అభివృద్ధి చేస్తానని చెప్పడం పోయి ఉన్న వాటిని తొలగిస్తాను ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వేల మంది టీటీడీ ఉద్యోగులకు ఇప్పించిన స్థలాలు, పెంచిన జీతాల కారణంగా లక్ష ఓట్లు ప్రభావితం అవుతాయని భయపడుతున్నారు. కాబట్టే భూమన కరుణాకర రెడ్డిని టీటీడీ చైర్మన్ గా తీసేయాలి అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. ఇళ్ల పట్టాలు ఇవ్వడం, జీతాలు పెంచడం చాలా తప్పు అని ఎన్నికల కమిషన్ కు తప్పుడు సమాచారం ఇచ్చారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి పట్టాలు ఇవ్వకుండా, జీతాలు పెంచకపోతే అప్పుడు ఓట్లు అడుగుతామంటారు. టీటీడీ ఉద్యోగస్థులంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓట్లు వేస్తారనే భయంతో కూటమి వాళ్లు నీచానికి ఒడిగట్టారు. నిజంగా నేను లక్ష మందిని ప్రభావితం చేసేన్ని మంచి పనులు చేసి ఉంటే, అందుకు నేనే వ్యక్తిగతంగా గర్వపడుతున్నా, ఆ రకమైన మంచి పనులు చేసినందుకు వ్యక్తిగా, సామాజిక చింతన ఉన్న పౌరుడిగా చాలా సంతోషం అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడ్డానని వీళ్ల విమర్శల ద్వారా నేను మరోసారి రుజువు చేసుకున్నాను. ఈ రోజున లక్ష మందిని ప్రభావితం చేసిన నన్ను.. పదవిలో నుంచి తీసేయాలంటున్నారు. రాష్ట్రంలో ఐదు కోట్ల మందికి మంచి చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఏమి చేస్తారో మరి వారి విజ్ఞతకే వదిలేసాను అన్నారు. కొన్ని లక్షల కోట్ల రూపాయలను పేదల జీవితాలకు వెలుగులు నింపడానికి చేసిన మహా దార్శినికుడు జగన్ మోహన్ రెడ్డి ని చూసి, మీ నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధేశ్వరి లు ఇష్టం వచ్చిన ప్రేలాపనలు చేస్తున్నారు. ఎక్కడ అభివృద్ధి జరిగినా ఏదో ఒక రకంగా అవినీతు బురద జల్లుతున్నారు. తద్వారా నాలుగు ఓట్లు దండుకోవాలని కూటమి నేతలు ఫోటోలు పంపుతున్నారని ఈ కుట్రలో ఫలించమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, వైయస్సార్ సీపీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు దొద్దారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఎం శేఖర్ రెడ్డి, శ్యామల, కోఆప్షన్ సభ్యులు మట్లి వెంకటరెడ్డి, ఖాదర్ భాషా, నాయకులు పవన్, వెంకటేశ్వర రావు రాయల్, మునిశేఖర్ రాయల్, లింగం రమేష్ రాయల్, కంకణాల రమేష్ నాయుడు, మధుసూదన్ నాయుడు, దామోదర్ రెడ్డి, మధు నాయుడు, శారదమ్మ, కుమార్, గిరి, కొత్తపల్లి దామోదర్, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, పెరుగు బాబు యాదవ్, మాధవ నాయుడు, రామకృష్ణయ్య యాదవ్, మణ్యం ముని రెడ్డి, కేఎం సత్యా, బెల్లం రమేష్ రాయల్, అరుణ్ కుమార్, బొగ్గుల వెంకటేష్, ఆర్వీ మగీ మొదలియార్, ఎన్ వీ సురేష్ రాయల్, పాముల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

### ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే

# కఠిన చర్యలు తప్పవు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రచారంలో ఉపయోగిస్తున్న ప్రచార వాహనాల నుండి ఎక్కువ శబ్దాలు రావడంతో ప్రజలు ఇబ్బంది లు పడుతున్నారని ఆ లాంటి వాహనాలను వెంటనే సీజ్ చేయాలని సంబందితా ఆర్ ఓ లను ఆదేశించారు.రాజకీయ పార్టీలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకొనుటకు ఎలాంటి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదని, కానీ ముందస్తుగా సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం తెలియజేయాలన్నారు. ఎందుకంటే పలు రాజకీయ పార్టీలు ఒకేసారి ఇంటింటికి వెళ్లడం, ఒకే వీధిలో ప్రచారం నిర్వహించుకునే సమయంలో ఇబ్బందులు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, పోలీసు బందోబస్తుని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17న ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రావడం జరుగుతుందని ఇప్పటివరకు ఆన్ లైన్,ఆఫ్ లైన్ ద్వారా వచ్చిన రిక్వెస్ట్ పరిమిషన్లు కు సంబంధించి పూర్తి వివరాలను మీ వద్ద ఉంచుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో క్రిటికల్ ,సెన్సిటివ్, సరిహద్దు గ్రామాల లో ఉన్న పోలింగ్ కేంద్రాల ను గుర్తించడం జరిగిం దని ,అపోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాసిటింగ్, వీడియో కవరేజ్,మైక్రో పరిశీలకులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మే 13 న జరగనున్న ఎన్నికల విధులు కేటాయించిన సుమారు 12,500 మంది పి ఓ లు,ఏ పి ఓ లు,ఓ పి లు,పోలీస్,ఆర్ టి సి ,మైక్రో పరిశీలకులు,డ్రైవర్లు ఇతర సిబ్బంది ఉద్యోగుల కు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలిగించడం జరిగిందని తెలిపారు. మే 3 న పి ఓ లు,ఏ పి ఓ లు, మే 4 న ఓ పి ఓ లు,5 న పోలీసు, మైక్రో పరిశీలకులు, 6న డ్రైవర్లు, ఇతర సిబ్బంది వారికి కేటాయించిన నియోజకవర్గాలలో సంబందించిన ఆర్ ఓ ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యమాల నిర్వహించే సమయం లో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుటకు 7 నియోజకవర్గాల తో పాటుగా చిత్తూరు పార్లమెంట్ కు సంబంధించి నియోజకవర్గాల వారికి బాక్స్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అక్కడే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 30 వేల మంది దివ్యాంగులు 85 సంవత్సరాల పైబడ్డ వారికి ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుండి ఓటు హక్కను వినియోగించుకొనడానికి అవకాశం కల్పించి ందని, ఈ నెల 21 నుండి బి ఎల్ ఓ లు ఫారం 12 ను తీసుకొని ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి ఇష్టాఇష్టాలను తెలుసుకోవడం జరుగు తుందన్నారు. పూర్తిగా బెడ్ పై ఉన్న వారు,నడవలేని వారు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని తెలిపారు.క్రిటికల్ బార్డర్ లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 17 71 పోలింగ్ కేంద్రాలకు కాను 1266 పోలింగ్ కేంద్రాల లోకేషన్ లో వీల్ చైర్స్ ను, పోలింగ్ కేంద్రాల వద్ద బ్యారికెట్ల ను ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. రిటర్నింగ్ అధికారి, సెక్టోరియల్ అధికారి, రూట్ ఆఫీసర్, పంచాయతీరాజ్ ఏ ఈ లతో సమన్వయం చేసుకొని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి లేవని పరిశీలించి, ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆర్ ఓ లను ఆదేశించారు. జిల్లాలో ప్రతి సంవత్సరం నిర్వహించే గంగ జాతరకు సంబంధించి మోడల్ కోడ్ అప్ కాంటాక్ట్ ఉన్నందువల్ల మే నెల 10వ తేదీ లోపాల లేదా మే 15 తేదీ తర్వాత గంగ జాతర నిర్వహించుకోవలన్నారు. గంగ జాతర నిర్వహణ సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి పర్మిషన్ తీసుకోవాలన్నారు. రోడ్లు ను బ్లాక్ చేయడం,ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ పార్టీల నాయకుల ఫొటోలు ఏర్పాటు చేయరాదన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా గంగజాతర నిర్వహించుకోవాలన్నారు. అనంతరం ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు పార్లమెంటుకు అసెంబ్లీ స్థానాలకు పార్టీ అభ్యర్థుల నామినేషన్లు వేసే సమయంలోను నామినేషన్ల పరిశీలన, నామినేషన్లు ఉపసంహరణ సమయం లో ఆర్ ఓ లు చేయవలసినవి చేయకూడని అంశాలకు సంబంధించి విశ్రాంత జెసి. వి.ఆర్. చంద్రమౌళి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రకాల టీమ్స్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు


పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి మండలం సూరావారిపల్లి గ్రామంకు చెందిన 47 తెలుగుదేశం పార్టీ కుటుంబాలు సుమారు 200 మంది ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైకాపాలో చేరిన ప్రముఖులు వి రవీంద్ర నాయుడు, వి సంపంగి నాయుడు,వి నరేష్ నాయుడు,ఎస్ సదాశివ నాయుడు,ఎస్ చలపతి నాయుడు,ఎస్ గంగయ్య నాయు డు, ఎస్ గంగాధరమ్ నాయుడు,ఎస్ మోహన్ నాయుడు, వి నగేష్ నాయుడు, వి వి సుబ్బరామయ్య నాయుడు, ఎస్ గుర్రప్ప నాయుడు, బి సుధాకర్ నాయుడు, పి గుర్రప్ప యాదవ్, జి భార్గవ్ యాదవ్, జి చెంచు బాబు యాదవ్, పి ఆదయ్య, పి సుబ్బయ్య, కే యువరాజు, అవినాష్ యాదవ్, గురవయ్య యాదవ్, గిరినాథ్ యాదవ్, సుధీర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, దేసయ్య యాదవ్ తదితరులు ఉన్నారు. వేలంపాడు గ్రామం నుంచి జి శ్రీనయ్య, పి పెంచలయ్య, పి నరసింహులు, వి శంకరయ్య, బి వెంకటేశ్వర్లు, డి వెంకటయ్య తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యేకి భారీ బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, ఊట రమేష్ యాదవ్, సురేంద్ర యాదవ్,నాగరాజు రెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, నాగభూషణం యాదవ్, మునిశేఖర్ గౌడ్, హనుమంతు, శేఖర్ యాదవ్, శంకర్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, ప్రసాద్ యాదవ్, ఈశ్వరయ్య, కలివేలయ్య, చిన్న బత్తయ్య, మురళి నాయుడు, గుణశేఖర్ రెడ్డి, మోహన్ యాదవ్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జయంతి వేడుకలు


అన్నదానం చేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం నేత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ ముందుగా గోపాలన్న సమాధి వద్ద నివాళులార్పించారు. ఊరందూరు నందు టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు బొజ్జల సుధీర్ రెడ్డి తినిపించారు. శ్రీకాళహస్తి పట్టణ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలులో పాల్గొని కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్గిల్ సెంటర్ నందు జావీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాలి గోపురం వద్ద మునికృష్ణ, కిట్టు, గుర్రప్ప శెట్టి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబిలి స్వామి వద్ద సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీపీ అగ్రహారం నందు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పల్లంపేట టీడీపీ కార్యాలయం వద్ద చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, గోపాలన్న అభిమానులు పాల్గొన్నారు.

# చిత్తూరు నియోజకవర్గాన్ని స్మార్ట్ సిటీగా చేయడమే నా లక్ష్యం

జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్. బీజేపీ నేతలు చిట్టిబాబు, అట్లూరి శ్రీనివాసులు, జన సేన నేతలు ఆరని కవిత, రూప కుమార్, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మా ట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రంలో యూనివర్సిటీని ఏర్పాటుచేసి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి, కేంద్ర ప్రభుత్వం విద్యాసంస్థలయిన ఐఐటి, నవోదయ, కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటుకు కృషి చేస్తాం.అసంపూర్తిగా ఉన్న అడవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తద్వారా చిత్తూరు పట్టణ ప్రజలకు త్రాగునీరు అందిస్తాం.చిత్తూరు నియోజకవర్గ రహదారులను విశాలవంతముగా చేసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి పరిచి, నగరాన్ని గ్రీన్ సిటీగా ఏర్పాటు చేసాం. చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని ప్రధాన జాతీయ రహదారులకు అనుసందానంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తాం. చిత్తూరు నియోజకవర్గం పరిధిలో నిరుపయోగంలో ఉన్న ప్రభుత్వ భూమిలో, ఇండస్ట్రీయల్ హాట్ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం, గుడిపాల మండల ములో గార్మెంట్స్ షూ కంపెనీలు ఏర్పాటు చేస్తాం. చిత్తూరు నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం.తెలుగుదేశం పార్టీ హయంలో పూనే పల్లి వద్ద నిర్మించిన టెడ్ కో ఇళ్లను వైసిపి ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా రంగులు వేస్తూ కాలయాపన చేసింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 2018లో గుర్తించిన లబ్దిదారులకు ఇళ్లను స్వాదిన పరుస్తాం.. అసంపూర్తిగా మిగిలి యున్నటెడ్ కో ఇళ్ళులను నిర్మించి అర్హులైన లబ్దిదారులకు అందజేస్తామని,స్వచ్ఛ చిత్తూరు సురక్షిత చిత్తూరు నా లక్ష్యం, మామిడి రైతులకు కనీస మద్ధతు ధర కల్పిస్తాం, పాడి రైతులకు పాల మద్ధతు ధర కల్పించి, సబ్సిడీతో దాణా అందిస్తాం.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించి, మార్కెట్ యార్డు ద్వారా మండల కేంద్రాలలో రైతు బజారులు ఏర్పాటు చేస్తాం. తేనెబండ నుండి తోటపాళ్యం వరకు నీవానదికి ఇరువైపుల వరదల ముంపుకు గురవుతున్న ప్రాంతాలలో రక్షణగోడ నిర్మిస్తామనికట్టమంచి చెరువు అభివృద్ధితో పాటు, చిత్తూరుకు సేవలు అందించిన గొప్ప వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి, మిని ట్యాంక్ బండ్ నిర్మిస్తామని చిత్తూరు రూరల్ మండలం గుడిపాల మండల కేంద్రములలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను 100 బెడ్లు ఆసుపత్రులుగా ఆధునీకరిస్తామని,యన్.టి.ఆర్. సుజల సురక్షిత త్రాగునీటి పథకం క్రింద ఉచిత మినరల్ వాటర్ ప్లాంటులు ఏర్పాటు చేయడంతో పాటుగుడిపాల మండల కేంద్రములో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామని ,చిత్తూరు స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేయడం నా బాధ్యత ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు ద్వారా స్థానికులకే ఉద్యోగాలు యూనివర్సిటీ ఏర్పాటు నాబాధ్యత మన చిత్తూరు అభివృద్ధి కోసం 6 గ్యారంటీలుఅందరికీ ఆరోగ్యం బాగుండాలి అందులో మన చిత్తూరు ముందుండాలి నాబాధ్యత అన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయా నంద రెడ్డి ఆర్టీసీ చైర్మన్ గా చిత్తూరుకు చేసింది శూన్యం జిల్లా కేంద్రంలో రెండుడిపోలుఉన్నా150 బస్సులే ఉన్నాయని, ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

# తలారివెట్టు,కల్లివెట్టులో జోరుగా వైసీపీ ప్రచారం


రాజేష్‌కు స్వాగతం పలుకుతున్న స్థానిక నేతలు

**బిఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్...**సత్యవేడు నియోజకవర్గంలో,శ్రీకాళహస్తి రోడ్ కు ఆనుకుని ఉన్న తలారివెట్టు పంచాయతీ ఎస్టి కాలనీలో వైసీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ కు ఘన స్వాగతం పలికి,ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు ఇంటింటికి కరపత్రాలు పంచారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డిని సీఎం,రాజేష్ ను ఎమ్మెల్యే, గురుమూర్తిని ఎంపీ చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్టిఆర్ నగర్లో వైసీపీ ప్రచారం,వైసీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్,సుధాకర్ రెడ్డి, విద్యానదరెడ్డి,బొప్పన తిలక్ బాబు,వైసీపీ నాయకులకు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ ప్రజలు ఘనస్వాగతం పలికారు.తలారివెట్టు హరిజనవాడలో రాజేష్కి స్వాగతం పలికెందుకు సిద్ధంగా ఉన్న వైసీపీ శ్రేణులు.సర్పంచ్ పాలవేణి,ప్రసాద్,మునస్వామి, శ్రీనివాసులు,సిద్దలయ్య, ప్రభాకర్,రత్నయ్య, సుబ్రహ్మణ్యం ,సుబ్బయ్య,కృష్ణయ్య, రమణయ్య, అంకమ్మ,అదేమ్మ ,తిరుపతమ్మ,తిరు పాలమ్మ,శాంతి,బుజ్జమ్మ,కొండమ్మ తదితరులు తలారి వెట్టు హరిజనవాడ లో రాజేష్కి సర్పంచ్ పాలవేణి, ప్రసాద్ దంపతులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి,హరతులు పట్టిన గ్రామ ప్రజలు.బి ఎన్ కండ్రిగ మండలం కల్లివెట్టు గ్రామంలో వైసీపీ అభ్యర్థి రాజేష్ కు ఘనంగా స్వాగతం పలికి,వైసీపీ శ్రేణులు హరతులు పట్టారు.కల్లివెట్టు గ్రామము లో దేవాంగ చేనేత కార్మికుల స్థితి గతులను తెలుసు కుంటూ,చేనేత మగ్గం దగ్గర నూకతోటి రాజేష్ పరిశీలించారు.రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ మునస్వామి,మాజీ సర్పంచ్,ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత అమరలింగయ్య(కుప్పయ్య),పీవీ రమేష్ ,జక్కుల వెంకటేష్,గులపల సుధాకర్,భాస్కరయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాస్కరయ్య, సుధాకర్, దేవాంగ చేనేతలు కొందరు నూకతోటి రాజేష్ తో మాట్లాడుతూ వైసీపీ జెండా మొదటి నుండి మోసిన వారికి గుర్తింపు ఇవ్వాలని,వైసీపీ పార్టీలోకి చేరే వారిని అక్కున చేర్చుకోవాలని,మొత్తం మీద అందరినీ కలుపుకుంటూ,గెలుపు దిశగా అడుగులు వేయాలి అని సూచించారు.బి ఎన్ కండ్రిగ వైసీపీ శ్రేణులు, రాజేష్ అభిమానులు పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## శ్రీకాళహస్తి ఎస్ ఎస్ ఆర్ యూత్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి అనవసరంగా మా నాయకుడు సామాను శ్రీధర్ రెడ్డి ఎస్ ఎస్ ఆర్ మీద నిరంతరం అబద్దాలు చెప్పుతూ ప్రచారం చేస్తున్నాడని ఇంకోసారి మా నాయకుడు గురించి మాట్లాడితే సహించబోమని శ్రీకాళహస్తి ఎస్ఎస్ఆర్ యూత్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి మీరు ముందు ఎమ్మెల్యేగా గెలవండి, ఎమ్మెల్యేగా గెలవకముందే వాళ్ళని జైల్లో పెట్టిస్తాను వీళ్ళని జైల్లో పెట్టిస్తాను అని మాట్లాడుతున్నావు, ముందు నువ్వు ఎమ్మెల్యేగా గెలిచి ఆ తర్వాత మాట్లాడు. మరొక విషయం నువ్వు వ్యక్తిగత విషయాలు మాట్లాడను, నేను అలాంటి వాడిని కాదు ఇలాంటి వాడిని కాదు అనేసి మాట్లాడుతున్నావు, నువ్వు ఇప్పటికి మా అన్నయ్య ఎస్ ఎస్ ఆర్ గురించి ఏడుసార్లు వ్యక్తిగత విషయాలకి వెళుతున్నావు ఇది మంచి పద్ధతి కాదు, మా అన్నయ్య ఎస్-ఎస్ఆర్ మంచితనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు. నువ్వు చెప్పుడు మాటలు విని ఏది పడితే అది మాట్లాడితే మా అన్నయ్య ఊరుకున్నా మేము ఊరుకునేది లేదు అని తీవ్రంగా హెచ్చరించారు.

# రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘన పై కఠిన చర్యలు-జిల్లా ఎస్పీ


అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి.హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్య మైన కేసులు మరియు పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, దొంగతనాలు, గర్ల్ మిస్సింగ్, 174 కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బంది మరియు మహిళా పోలీసులతో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాధ్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది కి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి డిపిఓ లో పెండింగ్ సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు.ఈ తనిఖీ లో జి.డి.నెల్లూరు ఇన్స్పెక్టర్ మారుతీ శంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ పై ఆరోపణలన్నీ అవాస్తవాలే

## డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ ఎంహెచ్వో


డాక్టర్ అనిల్ కుమార్ నాయక్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థలో ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజు దాదాపు రెండు కోట్లు స్వాహా చేశారని కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదు. పై ఆరోపణలు అన్ని పూర్తి అవాస్తవాలు, నిరాధారమైనవి. 2016 నుంచి ట్రేడ్ లైసెన్స్ లను ఆన్లైన్ చేయడం జరిగింది. 2020 నుంచి వార్డు సచివాలయాల ద్వారా ఇతర సర్వీసులను మాదిరే ట్రేడ్ లైసెన్సుల దరఖాస్తులు ఆన్లైన్ లో ప్రాసెస్ చేయబడుతున్నాయి. ఆన్లైన్లో డిమాండ్ జనరేట్ అయిన తర్వాత డిమాండ్ నోటీసులను లైసెన్స్ దారులకు అందించడం జరుగుతుంది. డిమాండ్ నోటీసులో ఉన్న మేరకు సదరు లైసెన్స్ దారులు నగరపాలక కౌంటర్లో ఫీజు చెల్లించి రసీదు పొందుతారు. నగరపాలక సంస్థ పరిధిలో ఈ సంవత్సరం డిమాండ్ రూ. 53,99,347 మాత్రమే. ఈ పరిస్థితుల్లో రెండు కోట్ల రూపాయలు స్వాహా చేశారని నిరాధారమైన ఆరోపణలు చేయడం భావ్యం కాదు. నగరపాలక సంస్థ పైన, ఉద్యోగులు, అధికారుల మీద అదేపనిగా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు. నగర పాలక ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా చేసే ఇలాంటి చర్యలను ఖండిస్తున్నాం.

# వేణుంబాకలో పారిశుధ్య లోపం..

**సచివాలయ సమీపంలోనే చెత్త కుప్పలు దర్శనం...హరిజనవాడకు పోవాలంటేనే కంపు కంపు...**
**ఊరు చెత్తంతా హరిజనవాడకు పోవు దారిలోనే..పట్టించుకోని సంబంధిత అధికారులు**



**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :-** ఆ గ్రామపంచాయతీలో ప్రజా ప్రతినిధి ఎవరు? పంచాయితీ ప్రభుత్వ కార్యదర్శి ఉన్నారా! సచివాలయం సిబ్బందికి కనబడడం లేదా! ఉంటే ప్రజారోగ్యంపై ప్రభావం చూపే పారిశుధ్య లోప సమస్యలు ఎందుకు చక్కబెట్టడం లేదన్న ప్రశ్న ఆ గ్రామ ప్రజల వైపు నుండి వినిపిస్తోంది. మండల పరిధిలోని వేణుంభాక గ్రామంలో పారిశుధ్య సమస్యకు నిదర్శనంగా గ్రామ సచివాలయ సమీపంలో కంటికి కనిపిస్తున్న చెత్త చెదారం , వ్యర్థాలతో కూడిన నిల్వలు ప్రజారోగ్యంపై ప్రభావం చూపే పరిస్థితి రానే వస్తుంది. ఆ వ్యర్థాల మధ్య కోళ్లు అమ్మకం దారులు, వ్యర్థాలు అన్నిటిని ఆ ప్రాంతంలో పడి వేయడంతో కొన్ని గంటలకే దుర్గంధపు వాసనతో దళిత వాడకు వెళ్లే ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ వ్యర్థాల పారిశుధ్య సమస్య గ్రామ సచివాలయ సమీపంలోని ప్రభుత్వ సిబ్బంది చూస్తూ ఉన్నారే కానీ! ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ఆ పరిసర ప్రాంత నివాస ప్రజలు కూడా ఆ ఖాళీ స్థలాన్ని వ్యర్థాల డంపింగ్ యార్డ్ గా వినియోగించుకుంటున్నారు. తడితో కూడిన వ్యర్థాలు అక్కడ నిల్వ చేయడంతో పలు రకాల క్రిములు తో కూడిన బ్యాక్టీరియాలు ఉత్పన్నమై ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే పరిస్థితి ఉంటుంది. గ్రామ సచివాలయం లో కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్, ఆరోగ్య శాఖకు సంబంధించిన నర్స్ అందుబాటులో ఉంటున్న ఈ సమస్యను గాలికి వదిలేస్తున్నారని ప్రధానంగా దళితవాడ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతం చెత్తాచెదారాలతో నిండిపోయిన ఓ పర్యాయం మాత్రం తొలగించారు. తిరిగి పారిశుధ్య సమస్య ఆ ప్రాంతంలో అనిపిస్తోంది. గ్రామంలోని చెత్తాచెదారాలను, వ్యర్థాలను తొలగించి రిక్షాల ద్వారా దూరంగా ఉన్నా కంపోస్ట్ యార్డుకు తరలించే బాధ్యత గ్రీన్ అంబాసిడర్ లకు అప్పగించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచేవారు. అయితే నేడు ఈ సమస్య ఎవరు పరిష్కరించాలి అన్న ప్రశ్న ఆ గ్రామ ప్రజల్లో ఉంది. పారిశుధ్య సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయితీకి మంజూరయ్యే నిధుల నుండి 15% శాతం ఖర్చు పెట్టుకుని అవకాశం ఉంది. ప్రజారోగ్యాన్ని, అంటు వ్యాధుల అరికట్టడాన్ని ముందు జాగ్రత్తగా చర్యలుగా గ్రామ పంచాయతీ పాలకులు, కార్యదర్శి, వెల్ఫేర్ సెక్రెటరీబాధ్యత వహించాల్సి ఉంది.కానీ ఈ గ్రామంలో ఆ పనులు చక్కబెట్టే, పారిశుధ్య లోపాలను తొలగించే సంబంధిత అధికారులు ఏమయ్యారన్న ఆ గ్రామ ప్రజలలో ప్రశ్నగా ఉంది. ప్రజలు రోగాల బారిన పడకుండా దుర్గంధపు వాసన సమస్యతో బాధపడకుండా ఆ ప్రాంతాన్ని శుభ్రపరచి, ఆ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేసి పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలరని గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం.థామస్‌కు
# త్రుటిలో తప్పిన ప్రమాదం

**కార్వేటినగరం(మేజర్‌న్యూస్)** :గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ నిన్న వెదురుకుప్పం మండలం తిరుమలయ్య గారి పల్లి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ముగించుకుని రాత్రి 12 గంటలకు చెన్నైకి వెళ్తుండగా మార్గమధ్యంలో ఉదయం 2:30 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు లారీలో కిలోమీటర్ మేరకు వెంబడిస్తూ, డాక్టర్ వి ఎం థామస్ ప్రయాణిస్తున్న కారును ఓవర్ టెక్ చేసి, సడన్గ ముందుకు నిలపడంతో గమనిస్తూ వస్తున్న కారు డ్రైవర్ అప్రమత్తమై పక్కకు త్రిపడంతో డివైడర్ను ఢీకొనడంతో స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న డాక్టర్ వి ఎం థామస్ , ప్రస్తుతం చెన్నై హాస్పిటల్ చికిత్స . పొందుతూ సురక్షితంగా ఉన్నారు. కాబట్టి, కార్యకర్తలు, నాయకులు, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలు ఎవరు అధైర్య పడకుండా, ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ. ఇతను త్వరగా కోలుకోవాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు పార్టీనాయకులు కార్యకర్తలు నిర్వహించారు.


ప్రమాదానికి గురైన కారు

# టిడిపిలోకి రజక సంఘం నాయకులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం సుమారు 100 రజక కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ రజక కులవృత్తుల ఐక్య రాష్ట్ర కార్యదర్శి సంజాకుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి కండువాను కప్పుకున్నారు. వారికి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రజక సోదరులు టిడిపికి కంచుకోటగా ఉంటూ టిడిపి విజయభావుటలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రజకులకు అవసరమైన కమ్యూనిటీ హాల్ రజక కాలనీ దోబీ ఘాట్ లో పునర్నిర్మాణం వంటివి చేపట్టి రజక సోదరులకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రజకులు మాట్లాడుతూ తామంతా బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించుకుంటామని ఈ సందర్భంగా సుధీర్ రెడ్డికి రజకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుర్గ,మల్లికార్జున్ ఐలు దూండీ, దొడ్డిపల్లి మురళి,దొడ్డారం సురేష్, వినయ్, సంజాకుల భాస్కర్, దొడ్డారం గోపి,అశోక్, కుమార్,రవితదితరులు పాల్గొన్నారు.


తెలుగుదేశం లో చేరుతున్న రజక సంఘం నాయకులు

## విదేశీ విద్యను
# ప్రోత్సహించడమే లక్ష్యం
**అపోలో యూనివర్సిటీ ఇంచార్జ్ పి నరేష్ కుమార్ రెడ్డి**


మాట్లాడుతున్న సురేష్‌కుమార్ రెడ్డి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** విదేశీ విద్యను ప్రోత్సహించేందుకే అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి బ్రిటన్ కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లీసేస్టర్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చిత్తూరు అపోలో యూనివర్సిటీ ఇంచార్జ్ పి నరేష్ కుమార్ రెడ్డి వెల్లడించారు.సోమవారం స్థానిక మురకం బట్టులోని అపోలో యూనివర్సిటీ సమావేశ మందిరంలో యూనివర్సిటీ ఆఫ్ లీ సేస్టర్ ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తమ రెండు యూనివర్సిటీల ఒప్పందం మేరకు రానున్న విద్యా సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మూడు సంవత్సరాల కాల పరిమితి గల ఈ కోర్సుకు ఇంటర్మీడియట్ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. ఇందుకు సంబంధించి 120 సీట్లతో తొలి ఏడాది కోర్సు ప్రారంభమవుతుందన్నారు. అందులో భాగంగా తొలి రెండు సంవత్సరాలు చిత్తూరు అపోలో యూనివర్సిటీలో, మిగిలిన చివరి ఏడాది లీ సేస్టర్ యూనివర్సిటీలో విద్య అభ్యసించాల్సి ఉంటుందన్నారు. చివరి ఏడాది బ్రిటన్ లోని లీ సేస్టర్ యూనివర్సిటీ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తుందన్నారు. సంబంధిత సర్టిఫికెట్ ఆధారంగా విద్యార్థులు ఆకర్షణమైన వేతన ప్యాకేజీ తో ఉద్యోగం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు తమ మూడు సంవత్సరాల కోర్సుకు సంబంధించి చెల్లించాల్సిన ఫీజుల మొత్తాన్ని, తమతో ఒప్పందం కుదుర్చుకున్న బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బాగా ఎదగాలని ఆయన కోరారు. అనంతరం కోర్సుకు సంబంధించిన బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. యూనివర్సిటీ ఆఫ్ లీ సేస్టర్ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెన్రీటా ఓ కార్నర్, లీ సేస్టర్ యూనివర్సిటీ ప్రతినిధి కెర్రీలా, అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ బట్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోతరాజు, చిత్తూరు అపోలో యూనివర్సిటీ పీఆర్వోలు కమ్రుద్దీన్, ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే
# మూతబడ్డ షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తాం
**రాష్ట్ర ఏఐసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి**


బహిరంగ సభలో మాట్లాడుతున్న షర్మిలా రెడ్డి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలో అన్నిటిని తెరిపిస్తామని రాష్ట్ర ఏఐసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా బస్సు యాత్ర భాగంగా కార్వేటినగరం మండల కేంద్రంలో బస్సు యాత్ర సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి గాండ్ల మిట్ట కూడలి వరకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం బహిరంగ సభలో పీసీసీ జిల్లా అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపానం నిషేధిస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు పరచడంలోఘోరంగా విఫలమయ్యారన్నారు. కల్తీ మద్యం తాగి 25% మంది మృతి చెందారన్నారు. విద్యుత్ చార్జీలు, 7 సార్లు పెంచారు అన్నారు, అదేవిధంగా ఆర్టిసి బస్సులు, నిత్యవసర వస్తువులు, గ్యాస్ పెట్రోల్ డీజిల్ విపరీతంగా ధరలు పెరిగే అన్నారు. ప్రత్యేక హోదా వస్తే ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్య తీరుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక హోదా కోసం పూర్తిగా మర్చిపోయారు అన్నారు. గత ఎన్నికల్లో ప్రత్యేక హోదా కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాటాలు చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక నిజమైన పోరాటం చేయలేదన్నారు. బిజెపి తో చంద్రబాబు కుమ్మక్కయ్యారు, బహిరంగ పొత్తు పెట్టుకున్నారు. వైసిపి ప్రభుత్వం బిజెపితో రహస్య పొత్తు పెట్టుకుంది అన్నారు. రాష్ట్ర 2,30,000 ఉద్యోగులు ఖాళీగా ఉన్నాయని దాన్ని భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా మర్చిపోయారని, రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉందని దీని భర్తీ చేస్తామని చెప్పి, ఎన్నికల ముందు మెగా డీఎస్సీ అని పేరుతో నిరుద్యోగులని మోసం చేశారన్నారు. కుంభకర్ణులు లాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పాటు నిద్రపోతూ, రెండు నెలల క్రితం దగా డిఎస్సి పెట్టారన్నారు. రైతులు గిట్టుబాటు ధర లేక అప్పులతో బాధపడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ ఇస్తామన్నారు, పంట గిట్టుబాటు ధర కల్పిస్తూ, ఖర్చు చేసిందానికన్నా 50% లాభంతో కొత్త మద్దతు ధర ఇస్తామన్నారు. జాతీయ ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 400రూపాయలు ఇస్తామన్నారు. ఇల్లు లేని వారందరికీ ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మిస్తామన్నారు. ప్రతి ఇంటి పేద మహిళలకు నెలకు 8300 రూపాయలు చొప్పున వారి ఇంటికి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. వృద్ధులకు 4000 పెన్షన్లు, వికలాంగులకు 6000 పింఛన్లు వారి వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పాలనంత కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం, రాజశేఖర్ రెడ్డి బిడ్డగా నన్ను ఆదరించి రాను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్, నగరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వరి,దినకర్ ప్రసాద్,తారాసింగ్,గౌతమ్‌రాజు, ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు వివిధ మండలా నాయకులు అధిక సంఖ్య లో విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# యోగాపై విద్యార్థులకు అవగాహన


బహుమతులను అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వ ర్యం లో విద్యార్థులకు యోగ, మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో యోగా థెరపిస్ట్ డాక్టర్ ముని మంజుల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ ఇందులో జంక్ ఫుడ్ తగ్గించాలని, శా రీరక రుగ్మతలను తగ్గించాలని ఉద్ఘాటించారు. దైనందిన జీవితంలోనే కాకుండా ఎలాంటి జటిలమైన వ్యాధినైనా నయం చేయడంలో యోగా ప్రాముఖ్యతను తెలియజే శా రు. అలాగే సైకాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ గా యత్రి, సైకలాజికల్ వెల్‌నెస్‌పై మరొక అవగాహన సదస్సు నిర్వహించి ఒకరి సానుకూలతను పెంచుకోవడం, మంచి లక్షణాలను కలిగి ఉండటం ద్వారా తనను తాను ఎలా సమతుల్యంగా ఉంచుకోవాలనే దానిపై దృష్టి పెట్టారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్.ఎమ్ .విద్యా వతి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యోగా, శా రీరక దృఢత్వం ద్వారా మానవుని సంపూర్ణ శ్రేయస్సుకు ప్రాముఖ్యతను ఇచ్చారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ ఫెసర్ సారా సరోజిని మాట్లాడుతూ ఫిజికల్ ఎడ్యుకేషన్ సౌకర్యాలను విద్యార్థులు సమర్థవంతంగా వినియో గించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.సి.గాయత్రి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి .భా ర్గవి రెడ్డి పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేశారు.



# ఆకట్టుకున్న అరుణాచల క్షేత్రవైభవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అన్నమాచార్య కళామందిరంలో సోమవారం సాయంత్రం ప్రముఖ ప్రవచనకర్త గరికిపాటి రమేష్ బాబు చేసిన అరుణాచల వైభవం ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాక్షాత్తు పరమశివుడు కొండ రూపంలో అరుణాచల క్షేత్రంలో కొలువుతీరి ఉన్నారని తెలియజేశారు. కొండ చుట్టూ తిరగడం వలన శివుని అనుగ్రహం తప్పక లభిస్తుందని అందుకే ప్రతి పౌర్ణమికి లక్షలాదిమంది భక్తులు గిరి ప్రదక్షిణ అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేస్తుంటారని వివరించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గరికిపాటి రమేష్ బాబును ఘనంగా సత్కరించారు. ప్రవచనం అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేఎన్ రాజా, సభ్యులు టీచర్ తిరుమలయ్య, వేదాచలం, టి సుబ్రమణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి అన్నమయ్య కళామందిరం సిబ్బంది కోకిల రమేష్ బాబు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# అరాచక పాలనపై నిజం మాట్లాడితే పోలీసుల వేధింపులు

- వైసిపిలో భూమన కుటుంబం అభివృద్ధి చెందింది
- అధికారం అడ్డం పెట్టుకొని తిరుమల, కార్పొరేషన్‌లో దందాలు
- కూటమి ప్రభుత్వంతో రామరాజ్యం
- ప్రచారంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైసిపి ఈ ఐదేళ్ల పాలనలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందారే కానీ తిరుపతిని అభివృద్ధిపరచలేదని తెలుగుదేశం బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆరోపించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రారంభించిన పనులు పూర్తి అయ్యాయే రాష్ట్ర ప్రభుత్వ నిధులు తెప్పించి ఒక్క పని కూడా భూమన కరుణాకర్ రెడ్డి చేయలేదని ఆయన విమర్శించారు. ప్రచారంలో భాగంగా సోమవారం రెండు, నాలుగు డివిజన్లలో తెలుగుదేశం బిజేపి జనసేన నేతల సందడి మధ్య అరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం టిడిపి క్లస్టర్ ఇన్ చార్జ్ కృష్ణ యాదవ్ నేతృత్వంలో చేపట్టారు. మహిళలు అడుగడుగునా హారతులు పడుతూ అరణి శ్రీనివాసులకు తిలకం దిద్ది గెలుపు నీదేనంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టిటిడిని, మున్సిపల్ కార్పోరేషన్‌ను గుప్పింట్లో పెట్టుకుని దందాలు సాగించారని ఆరోపించారు. ఐదేళ్ళుగా అరాచకపాలన చేసిన భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్‌రెడ్డిలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నిజం మాట్లాడితే పోలీసులను అడ్డంపెట్టుకుని వేధింపులకు గురిచేసిన భూమన కరుణాకర్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని గుర్తించుకోవాలని ఆయన హెచ్చరించారు. రావణ రాజ్యం పోయి త్వరలో రామరాజ్యం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. పవన్‌కళ్యాణ్‌ను ఆశయ సాధనకు తిరుపతిలో ఎమ్మెల్యేగా జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. అలాగే పార్లమెంట్ కు కమలం గుర్తుపై ఓటేసి వరప్రసాద్ ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేలు సుగణమ్మ, మోహన్, జనసేన నేత పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ నేతలు నరసింహ యాదవ్, సంజయ్, వూక విజయ్ కుమార్, జెబి శ్రీనివాస్, పులుగోరు మురళి కృష్ణారెడ్డి, ఆర్ సి మునికృష్ణ, పుష్పవతి యాదవ్, చిన్నబాబు, పాటకం వెంకటేష్, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, బాబ్జి, ఆకేపాటి సుభాషిణి, మునిరామయ్య, రఘు, రామన్న, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చింతకాయల హరిజనవాడలో వైసీపీ ఖాళీ

- మూకుమ్మడిగా సైకిల్ ఎక్కిన 50 వైసీపీ కుటుంబాలు
- సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన "పులివర్తి నాని"



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎర్రవారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీ, చింతకాయల హరిజనవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయింది. సోమవారం మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. పాకాల మండలం, పులివర్తివారిపల్లెలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్వగృహం నందు ఆయన సమక్షంలో తెలుగు దేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో చింతకాయల శివకుమార్, మద్దెల సుబ్రహ్మణ్యం, ఆదిత్య, సాయి ప్రసాద్, శ్రీనాథ, మురళి, సుబ్రహ్మణ్యం, యస్.వెంకటరామయ్య, కె.వెంకట్రామయ్య, మణి, సుబ్రమణ్యం, భాను ప్రకాష్, అశోక్, చిరంజీవి, యం. సుబ్రహ్మణ్యం, వెంకటేష్, సి. సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, చింతకాయల దివాకర్, నారాయణ మేస్త్రి, పెద్ద సుబ్బయ్య, చిన్న సుబ్బయ్య, జి.రాజశేఖర్, జి.సిద్ధయ్య, కలిగిరి మణి, మహేష్, దిలీప్, రాజగోపాల్, దొరస్వామి, రంగనాథ్, ఆది కేశవులు తోటి హరిజనవాడకు చెందిన మనోహర్, సుధాకర్, సంతోష్, పెద్ద రెడ్డెప్ప, వెంకటరమణ, తరుణ్, నవీన్ ఉన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు అన్నారు. కష్ట కాలంలో నన్ను నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరం కలసి పనిచేద్దామని పులివర్తి నాని తెలిపారు.

# గులకరాయి డ్రామాకు తెరదించండి : టీడీపీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సీఎం జగన్ పై జరిగిన గులకరాయి డ్రామాకు ఇకనైనా తెరదించాలని టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న గులకరాయితో ప్రాణం పోయే పరిస్థితి ఉండదని, విద్యుత్తును ఆపుచేసి దాడి చేయించుకుని ప్రతిపక్షాలపై నెట్టడానికే ఈ డ్రామా ఆడారని ఆరోపించారు. దీనిపై తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ధర్నా చేయడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఆయన వైసిపి హత్య రాజకీయాలకు దూరంగా ఉంటుందన్నారని, ఆయన నివాసానికి వైయస్ రాజారెడ్డి నిలయమని పేరు పెట్టుకుని ఆయన కుమారుడిని విచక్షణారహితంగా నరికి చంపి ఐదేళ్లు కావస్తున్న ఏనాడు నిరసన కార్యక్రమాలు చేయలేదు ఎందుకు అని ప్రశ్నించారు. వివేక హత్య కేసులో ప్రధాన నిందితుడిగా అవినాష్ రెడ్డిని సిబిఐ పేర్కొందని దీనిపై కూడా భూమన కరుణాకర్ రెడ్డి స్పందించలేదన్నారు. విజయవాడలో మూడు గంటలసేపు విద్యుత్ సరఫరా ఎందుకు నిలిపారో బహిర్గతం చేయాలన్నారు. భద్రతా లోపానికి కారకులు పోలీసులు కాదా అన్నారు. ఈ పరిస్థితులను గమనించే ఈసారి ఎవరికీ మూడిందోనని భయంతో వైయస్ విజయమ్మ ఏడు సముద్రాలు దాటి వెళ్లిపోయిందన్నారు. సొంత చెల్లెల్లు వీధుల్లో తిరుగుతూ తన అన్నకు ఓటు వేయొద్దని చెబుతున్నారని దీనిపై సీఎం జగన్ ఎందుకు స్పందించడం లేదన్నారు. ప్రజలు ఇటువంటి పరిణామాలను విశితంగా గమనిస్తున్నారని ఓటు రూపంలో వారి తీర్పును వెల్లడిస్తారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సత్తు మధుసూదన్ యాదవ్, రామచంద్ర రెడ్డి, రామ్మూర్తి రాయల్, బాబురావు, ప్రకాష్, సుబ్బరాయనాయుడు, గోవిందా చారి, నాగేంద్ర కుమార్, జ్యోతి, జ్ఞాన పాల్గొన్నారు.



# 17 నుంచి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 17వతేదీ నుండి 25వ తేదీ వరకు వైభవం గా జరుగనున్నాయి. 16వ తేదీ సాయంత్రం (నేడు) అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా 17వ తేదీ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజా రోహణం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీ కోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. రూ.750లు చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. 25వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 నుండి 10.15 గంటల వరకు శ్రీ రామపట్టభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నారు.

# వంగవీటి రాధా సమావేశాన్ని విజయవంతం చేద్దాం : పసుపులేటి విజయ్‌కుమార్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం, ఏప్రిల్ 15:కాపులకు గుర్తింపు తెచ్చిన ఆరాధ్యనేత స్వర్గీయ వంగవీటి మోహనరంగా కుమారుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా చంద్రగిరి మండలం తొండవాడ బైపాస్ సమీపంలోనీ జిపియస్, కళ్యాణమండపంలో బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న కాపుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దామని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పసుపులేటి విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.చంద్రగిరి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని నెన్నూరు బలిజపల్లి, పివిపురం బలిజపల్లి, పరమాల, రాయల చెరువు పేట, చిట్టత్తరీరు, తిమ్మరాజు పల్లి, నెత్తకుప్పం, బొప్పరాజు పల్లి,అనుపల్లి తదితర గ్రామాలకు సంబంధించిన కాపు నేతలు అందరూ ఈ సమావేశానికి విచ్చేయలని ఆయన కోరారు. అన్ని గ్రామాలలో కాపుల ఆత్మీయ సమావేశాన్ని గురించి తెలియపరిచి పెద్ద సంఖ్యలో పాల్గొనటానికి కృషి చేయాలని చెప్పారు. కూటమి పార్టీల అభ్యర్థులు ఇందుకోసం తమ వంతుగా ప్రచారం చేయాలన్నారు.

# తిరుచ్చిపై దర్శనమిచ్చిన సీతారాములు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సీతా లక్ష్మణ సమేత శ్రీ రాములు, హనుమంతులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు తిరుచ్చి పై కొలువైన సీతా సమేత శ్రీరాముల హనుమంతుల వారికి కర్పూర నిరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్చకులు డివి మురళి కృష్ణమాచార్యులు స్వామి, రవిచంద్రన్ స్వామీ అధ్యాపక, డాక్టర్ ఇల్లందు లక్ష్మీ రాజేష్ స్వామీ పరిచారిక, నల్లురి విష్ణు మూర్తి స్వామీ పరిచారిక, ప్రభాకర్, మోహన్ నాయుడు,సెక్యూరిటీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 17న సీతారాముల కళ్యాణం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని గడ్డంవారి పల్లి సమీపంలో వెల సివున్న శ్రీ వీరాంజనేయ దేవస్థానం లో నేడు మంగళవారం అష్టమి సం దర్భంగా రామకోటి మహోత్సవం నిర్వహిస్తారని, 17వ తేదీ బుధవారం నవమి సందర్భంగా ఉదయం 10 గంటలకు సీతారాముల కళ్యాణం అతివైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలి పారు. భక్తాదులు రామకోటి మహోత్సవం, సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధిట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## జన్మస్థల శివాలయానికి ఫ్యాన్లు వితరణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి పంచా యతీ రేకలచేను గ్రామ సమీ పంలో శ్రీ జన్మస్థల శివాలయా నికి భక్తుల సౌకర్యార్థం తిరుపతి కి చెందిన ప్రసిద్ధ ఎలక్ట్రానిక్ షోరూం రాయలసీమ ఏజెన్సీస్ అధినేత, రోటరీ క్లబ్ మెంబర్ సుదర్శన్ రాజు 25 సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతికి సమీపంలో విశాలమైన, ఆహ్లాదకర వాతావరణంలో దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీ జన్మస్థల క్షేత్రాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం తనవంతు విరాళంగా 25 సీలింగ్ ఫ్యాన్‌లను ఇవ్వడం జరిగిందని, దూర దృష్టితో ప్రణాళిక బద్ధంగా క్షేత్రాన్ని అభి వృద్ధి చేస్తున్నారని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ట్రస్ట్ చైర్మన్ కొర్లకుంట గురునాథ రెడ్డి, కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బండ్ల సోమేశ్వర్ తదితరులు దాత సుదర్శన్ రాజుని ప్రత్యేకంగా అభినందించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా కోట ఆర్టీసీ బస్టాండ్ నందు సోమవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు ఎన్ని రకాలుగా జరుగుతాయి వాటిని ఆర్పే పద్ధతులు.. ఫైర్ పరికరాలను ఏ విధంగా ఉపయోగించాలి అనే దానిపై తెలియజేయడం జరిగింది. గ్యాస్ వల్ల ఏ విధమైన ప్రమాదాలు జరుగుతాయి దానిని ఆర్పే విధానంపై డెమో ద్వారా చూపించడం జరిగింది. సిటటు, ఫైర్ పరికరము, బ్లాంకెట్, బకెట్ మెథడ్స్‌ను ఉపయోగించి ప్రయాణికుల చేత చేయించారు. అనంతరం ఆర్టీసీ అధికారులకు, సిబ్బందికి, ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి హరీష్, ఫైర్ సిబ్బంది సిద్దిక్, శ్రీనివాసులు, నాగరాజు, నరసింహం, వెంకటసుబ్బయ్య, శ్రీహరి ,నాగేంద్ర ,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు గణేష్ టీడీపీలో చేరిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని గొబ్బిళ్ల కోటూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయ కులు గణేష్ వైకాపాను వీడి తన అనుచ రులు రెడ్డెప్ప, పోలూరు వాసులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వారికి కండువా వేసి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని భావించి టీడీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డిష్ రమేష్, సుబ్రహ్మణ్యం గౌడ్, బిఆర్‌సి కుమార్, సుబ్బనాగయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

## వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలో ఐసిఎస్ రోడ్డు ప్రాంతంలో ఓ వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారంఇచ్చారు. డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీసులు వివరాలు మేరకు మనుబోలు మండలం కొండూరు గ్రామానికి చెందిన వృద్ధుడు మస్తానయ్య(65) గుర్తించారు. మృతుడు మస్తానయ్య రక్తం మడుగులో పడి ఉండడంతో ఈ ప్రమాదం ఎలా జరిగింది అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి,కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**- టీడీపీ అభ్యర్థి వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 11,13 వ వార్డులో ఎన్నికల ప్రచారం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మె ల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురా వాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వలంటీర్లను ఎట్టి పరిస్థి తుల్లోనూ తొలగించం. వలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగి స్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంట రమేష్, దసరాదచారి, కాసారం రమేష్, రేణుకదేవి, షాకీర్ అలీ, ఖాద్దర్ బాషా, అస్మత్, లోకేష్, బాలాజీ, జనసేన నేతలు కొట్టె సాయి, మహేష్, కుమార్, బీజేపీ అమర్నాద్, ఢిల్లీప్ కుమార్, శైలజ, సుకుమార్, వెంకటేష్, గోపాల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలిజల అభ్యున్నత కోసమే బలిజ సేన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లోని బలిజల అభ్యున్నతే లక్ష్యంగా బలిజ సేన ఏర్పాటయిందని, బలిజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభ్యున్నతకు కృషి చేస్తానని మాజీ డిప్యూటీ



ఎగ్జిక్యూటివ్ అధికారి చిన్నంగారి రమణ స్పష్టం చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మోహన్ ఆధ్వర్యంలో చిన్నంగారి రమణను వారి నివాసంలో బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి బలిజ రాయతరంగిణి పుస్తకాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బలిజ అభ్యున్నతి కోసం ఏర్పడినదే బలిజసేన అని, బలిజసేన కు చిన్నంగారి రమణ లాంటి, వ్యక్తుల సహాయ సహకారాలు అవసరమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మోహన్ మాట్లాడుతూ బలిజసేన కు తమ మద్దతు ఉంటుందని బలిజల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని ఆర్కాట్‌కు సూచించారు. చిన్నంగారి రమణ మాట్లాడుతూ బలిజలు అన్ని రంగాల్లో ముందుండేందుకు తన వంతు కృషి తప్పక చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బెల్లంకొండ సురేష్, ద్వారకా, గోల్డెన్ ప్రభాకర్, నాయుడు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే రావాలి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డం వారి పల్లి గ్రామపం చాయతీ బత్తలాపురంలో వైకాపా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు మాట్లాడుతూ మన జగనన్న పాలనలో వచ్చినన్ని సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని, మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని, రైతుభరోసా, అమ్మఒడి, చే యూత, విద్యాదీవెన వంటి పథకాలు, అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఆయన అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి పెద్ది రెడ్డి మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో వైకాపా మండలాధ్యక్షులు కూరపర్తి అంజి బాబు, సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ, ఎంపిపి గాజుల రామ్మూర్తి, యువనాయకుడు మిద్దింటి కిషోర్, సర్పంచులు, ఎంపిటిసిలు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, బిసి సెల్ కన్వీనర్లు, మార్కెట్ కమిటీ మెంబర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముద్ర రుణాలకు మోకాలడ్డు.. నిరసన తెలిపితే మోకాలితో నెట్టుడు!

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ముద్ర రుణ సదుపాయంను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ అవకాశంను అందిపుచ్చుకుని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేకమంది చేనేతలు, చేనేత జవులి శాఖ అధికారుల అనుమతి పొంది రుణసదుపాయం పొందారు. ఇందుకు భిన్నంగా వరదయ్యపాలెంలో బ్యాంకు అధికారులు తీరు కనబడుతుందని, వరదయ్యపాలెంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు (5688)ను చేనేత కార్మికులు ముట్టడించారు. చేనేత కార్మికులకు ముద్రరుణాలు మంజూరు చేయకుండా ఏడాదిగా తిప్పించుకుంటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంక్ అధికా రుల తీరుపై చేనేత కార్మిక



యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నా చేస్తున్న కార్మికులపై మేనేజర్ అనుచిత వైఖరితో కూర్చొన్న వారిని మోకా ళ్ళతో నెట్టుతూ ఇక్కడ నుంచి లేయండి అంటూ దురుసుగా వ్యవహ రించడంపై కార్మికుల ఆగ్రహం చెందారు. ప్రభుత్వం సంక్షేమ పథకా లు ఇస్తుంటే అధికారులు వాటిని అమలు చేయడానికి భాద ఎందుకు అని కొందరు దేవాంగ చేనేతలు ప్రశ్నించారు. ఫీల్డ్ ఆఫీసర్ హామీతో ధర్నా విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుల పల వెంకటరమణయ్య, మండల కన్వీనర్ శేఖరయ్య, సీనియర్ నాయకుడు బుర్రా కృష్ణమూర్తి, పృథ్వీ రవి, కల్లూరి వెంకటేష్, రామలింగయ్య, మండలం లోని పలువురు చేనేతలు పాల్గొన్నారు.

## మండలంలో 216 మంది వలంటీర్ల రాజీనామా

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని 13 సచివాలయం పరిధిలో ఉన్న 216 మంది వలంటీర్స్ మూకమ్మడిగా భారీ ఎత్తున రాజీనామ పత్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ రావుకు సమర్పించి రాజీనామా చేశారు.



అనంతరం మండలంలోని చాగణం లలితమ్మ భాస్కర రావు మెమోరియల్ ట్రస్ట్ నందు రాజీనామా చేసిన వాలంటీర్స్‌తో ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మండలంలో వలంటీర్స్‌గా విధులు నిర్వహిస్తున్న 216 మంది వలంటీర్ పదవికి రాజీనామా చేయడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారీ మెజారిటీ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని వలంటీర్స్‌కు సూచనలు సలహాలు అందజేశారు. ఎన్నికల ప్రచారంలో రాజీనామా చేసిన వలంటీర్స్ అందరూ తమకు గతంలో కేటాయించిన 50 ఇళ్లకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలం రెడ్డి శేఖర్ రెడ్డి, వైద్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలూరు మహేంద్ర రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రఘు నాయుడు, నాయుడుపేట ఎంసీ వైస్ చైర్మన్ కట్ట బాలసుబ్రమణ్యం, నాయకులు వీర కుమార్, ఇ ఎల్లు మోహన్, అట్ల కిష్టయ్య, సురేందర్ రెడ్డి సాగి జితేంద్ర, సోషల్ మీడియా సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడిపోతావన్న భయంతోనే థామస్ పై దాడి

**ఎస్‌ఆర్ పురం, మేజర్‌న్యూస్:**



గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందన్న భయంతోనే తెలుగుదేశం అభ్యర్థి థామస్‌పై దాడి చేయించారని జిల్లా సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. ప్రజల్లో థామస్‌కి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇక గెలవలేమన్న ఉద్దేశంతో దాడికి పాల్పడినట్లు ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారం మొదటి నుండి ఆయనపై పలు ఆరోపణలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు ఇక ఓడిపోతామని నిర్ణయించుకోవడంతో దాడి చేయిం చారన్నారు. ధైర్యంగా ఎదుర్కొని ప్రజా ఆదరణ పొంది ఓట్లు సంపాదించి గెలవాలి కానీ, దాడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కటిక పల్లి మాజీ సర్పంచ్ వరదరాజులు యాదవ్ నెల్లేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, తెలుగుదేశం నాయకులు కొత్తపల్లి మిట్ట సూరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది వలంటీర్లు రాజీనామా

**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన 9 మంది వలంటీర్లు సోమవారం విధులకు రాజీనామా చేసి పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అంద జేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వలంటీర్లుగా



మమ్మలను నియమించిందని తెలిపారు. అయితే టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన కొంతమంది వలంటీర్లను ఉద్దేశపూర్వకంగా వేధిస్తు న్నారని మనస్థాపం చెంది మూకు మ్మడిగా రాజీనామాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, వలంటీర్లు ఉన్నారు.

## పెద్ద తిరుచి వాహనంపై ఊరేగిన కోదండ రామస్వామి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆవరణంలో ఉన్న శ్రీరామనవమి వార్షి బ్రహ్మోత్సవాల భాగంగా మొదటి పెద్ద తిరుచి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో సుప్రభాతతో సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల సేవ కొలువు పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పాలు పెరుగు తేనె చందనం హరిద్రవంతో కూడిన స్థాపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు పూజలు సేవను వేద పండితులు నిర్వహించారు. అనంతరం స్వామి వారు పెద్ద తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించుకొని భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్, ప్రధాన అర్చకులు దాశరథి, ప్రసాద్ సిబ్బంది, ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. .

## వైకాపాలోకి మాజీ మున్సిపల్ చైర్మన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైకాపా పార్టీలో చేరడం సంతోషంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ కొట్టు ఉదయ్ కుమార్ తెలిపారు. సోమవారం సనత్‌నగర్‌లోని వైకాపా ఆఫీసు నందు కొట్టు ఉదయ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ సమక్షంలో వైకాపాలో చేరారు. మేరుగు మురళీధర్ మాట్లాడుతూ కొట్టు ఉదయ్ కుమార్ వైఎస్ఆర్సిపిలోకి రావడం ఎంతో సంతోషకరమని పార్టీ మరింత బలపడుతుం దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేవూరు విజయ మోహన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు వాయగండ్ల నాగరాజు కాంద్ర నారాయణరెడ్డి రాఘవ రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# 23న శ్రీవీర హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో ఈనెల 23వ తేదీన చేపట్టే శ్రీవీర హనుమాన్ విజయ యాత్ర భారీ బైక్ ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ విష్ణుప్రతీక్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు శ్రీవీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా తిరుపతి నగరంలో శ్రీవీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీని చేపడుతున్నామన్నారు. గతంలో సుమారు 3 వేల మందితో బైక్ ర్యాలీ అత్యంత వేడుకగా చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది మరింత మందితో విజయవంతంగా హనుమాన్ బైక్ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ 23వ తేదీన



సాయంత్రం 4 గంటలకు ఎంఆర్ పల్లి సర్కిల్ నుంచి ప్రారంభమై బాలాజీ కాలని, టౌన్ క్లబ్, గాంధీ రోడ్డు, నాలుగు కాళ్ల మండపం, వివి మహల్ రోడ్డు, కేటీ రోడ్డు, అన్నారావు సర్కిల్ మీదిగా కపిలతీర్థం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో హిందు బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భజరంగ్ దళ్ ప్రతినిధులు సాయి, రాజీవ్, చంటి, అంజన్, మోక్షక్ పాల్గొన్నారు.

# సత్యవేడులో టీడీపీ కార్యాలయం ప్రారంభం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడులో సోమవారం టీడీపీ అధికారిక కార్యాలయాన్ని ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిమూలం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియల భాగంగా పార్టీ కార్యకలాపాల కోసం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



రాష్ట్రంలో ప్రస్తుతం టిడిపికి తొలినాటి గాలి వీస్తోందని,ఈ గాలిలో వైసిపి కొట్టుకుపోవడం ఖాయమని తెలిపారు.నాయకులు కార్యకర్తలు ఏకతాటిపై వచ్చి సైనికుల పనిచేసి పార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. అబ్జర్వర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆదిమూలంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. పార్టీ కుటుంబం లాంటిదని ఇందులో అలకలు, కోపాలు సహజమే అన్నారు.నాయకులు కార్యకర్తలు భేషజాలు వీడి పార్టీ గెలుపు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుందర రామిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సుధాకర్ నాయుడు, రామాంజులు నాయుడు, గోపీనాథ్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రోశయ్య, ఇళంగోవన్ రెడ్డి,సతీష్ నాయుడు, తిరుమలరెడ్డి, భాస్కరన్, గోవిందస్వామి, శ్రీనివాస్ యాదవ్, పరమశివం, నాగరాజు యాదవ్, మురళి, కన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మోహిత్ రెడ్డి అందుబాటులో ఉంటాడు.. ఆశీర్వదించండి

- చంద్రగిరి ప్రజలకు చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మీ బిడ్డగా మోహిత్ రెడ్డి మీ అందరికీ అందుబాటులో ఉంటాడు.... ఒక్క సారి ఆశీర్వదించండి అని చంద్రగిరిలో ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. చంద్రగిరి పంచాయతీ విజయనగర కాలనీ, బజారు వీధి, నూకలగుంట కాలనీలలో సోమవారం మీ తోనే మీ మోహిత్ కార్యక్రమంలో గ్రామస్తులతో మమేకమై చెవిరెడ్డి లక్ష్మీ ప్రచారం నిర్వహించారు. చెవిరెడ్డి లక్ష్మీ తన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కోరుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను లను కలసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న మోహిత్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కష్టకాలంలో మమ్మల్ని ఆదుకున్నారని, కరోనా సమయంలో మా ప్రాణాలు కాపాడారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని పలువురు మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి హామీ ఇచ్చారు. పండగొచ్చినా ...



కష్టమొచ్చినా ప్రతి కుటుంబానికి చెవిరెడ్డి కుటుంబం అండగా ఉండేదని ఆ కుటుంబంను ఆదరించడం మా బాధ్యతని మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి తెలియజేశారు. అత్యధిక మెజారిటీతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంట చెవిరెడ్డి లక్ష్మికి మంగళహారతులు ఇచ్చారు. అంతకు ముందు వైఎస్ఆర్సిపి నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి : బోడిరెడ్డి నిరంజన్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయతీలో గల ఉప్పులి వంక గ్రామంలో ఎన్నికల ప్రచారం వైఎస్ఆర్సిపి పంచాయతీ యువ నాయకులు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలుపుతూ మరొక్కసారి సంక్షేమ సారథి జగనన్నకు పట్టం కట్టాలని చంద్రగిరి గడ్డపై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కరోనా కష్ట కాలంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును ఎన్ని జన్మలెత్తిన మరువలేమని తండ్రి బాటలో నడుస్తానన్న మోహిత్ రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.స్థానిక ప్రజలు స్థానికులత వ్యక్తం చేస్తూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ను తప్పకుండా అఖండ మెజారిటీతో గెలిపిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నెత్త కుప్పం వైఎస్ఆర్సిపి డివిజన్ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ మాజీ అధ్యక్షులు దొరస్వామి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ నెంబర్ సిరిపిరెడ్డి దేవరాజు రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు త్రిపురాంతకం రెడ్డి ,వైసీపీ నాయకులు రాజారెడ్డి, జగన్నాథం రెడ్డి, శ్రీరాములు యాదవ్, అజిత్ యాదవ్, బాలచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, గుర్రం చంద్రారెడ్డి, గుర్రం పాపిరెడ్డి, చిరంజీవి రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





సమావేశంలో నకిలీ మందులు తిరుపతికి చేరిన ఆధారాలను చూపుతున్న కీర్తన

# నకిలీ డ్రగ్స్ మాఫియాకి అడ్డాగా తిరుపతి..!

- నకిలీ మందులతో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు
- నకిలీ మందులతో ముద్దు నిద్రలో వైసీపీ ప్రభుత్వం
- తనిఖీలు చేయకుండా మామూలు మత్తులో అధికారులు : జనసేన ఆరోపణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గతంలో గంజాయి మాఫియాకి అడ్డగా మారిన ఆధ్యాత్మిక నగరం నేడు నకిలీ మందులు మాఫియాకి అడ్డాగా మరి వాటి ద్వారా ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన ఆరోపించారు. ఇటీవల కోటి రూపాయలు నకిలీ మందులు వివిధ ప్రాంతాలలో పట్టుబడడంతో పట్టుబడిన ప్రాంతాలలో తిరుపతి నగరం కూడా ఉండడంతో సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నకిలీ డ్రగ్స్ పై ఆమె మాట్లాడారు. రెండు మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాల్సిన డ్రగ్స్ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వాస్తవానికి అధికారులు మామూళ్ల మత్తులకు లొంగిపోయి ఈ విధంగా వ్యవహరిస్తున్నారా.? లేక రాజకీయ నేతల ఒత్తిళ్లతో తనిఖీలు చేయడం లేదా అన్న విషయం తెలియాల్సి ఉందన్నారు. నకిలీ మందులతో తిరుపతిలో రాజ్యమేలుతున్న వైసిపి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. అసలు నకిలీ మందులు తిరుపతికి రావడానికి కారణం రాజకీయ నేతలేనని ఆమె ఆరోపించారు. గతంలో ఒక హాస్పిటల్లో జరిగిన సంఘటనను చూసి ఆశ్చర్యానికి గురి చేశారని చెప్పారు. తిరుపతి మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారులు పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. నకిలీ మందుల అసలు మందులు తెలియక ప్రజలు వాటిని కొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మందులు వ్యవహారాన్ని ఎవరు నడిపిస్తున్నారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మార్కెట్లో భారీగా నకిలీ మందులు చలామణిలో ఉన్నా గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన డ్రగ్ కంట్రోల్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే మందులను వెంటనే అరికట్టకపోతే దీని ప్రభావం ప్రజలపై పడే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పేరుతో ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీకి ప్రజలు గురవుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు వాటిపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఈ నకిలీ మందుల వ్యవహారం, మెడికల్ మాఫియా, ప్రైవేట్ అంబులెన్స్‌ల ఆగడాల అంతు చూస్తామని హెచ్చరించారు. దీనిపై డ్రగ్ కంట్రోల్ అధికారులకు పిర్యాదు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి తిరుపతిలో జరుగుతున్న నకిలీ మందులు మాఫియా, అంబులెన్సులు మాఫియా, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రానున్న తమ ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ ఒక్కరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు నాగరాజు రాయల్, కోకిల, ఆల్వార్ మురళి, కృష్ణ, భారతి, లతా పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచేశారు

## - ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



**పలమనేరు, మేజర్‌న్యూస్:** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి పైన నెహ్రూ విగ్రహం వద్ద సోమవారం సాయంకాలం కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బివిఎం శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలహాజరై మాట్లాడుతూ... ఈ ప్రభుత్వంలోరైతులను నట్టేట ముంచేసారని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం రాక మునుపు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడా అని ఆమె ప్రశ్నించింది. ఎన్నికలు రెండు నెలల ముందు మెగా డీఎస్సీ అంటూ హడావిడి చేశారన్నారు. అదేవిధంగాకౌండిన్య నదిలో ఉన్న మట్టి అంతా పలమనేరు ఎమ్మెల్యే తరలించేసారన్నారు. అనంతరం త్రాగునీటి సమస్య పరిష్కరించలేనిఎమ్మెల్యే ఒక ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మద్య నిషేధం చేస్తానన్నాడు చేశాడా. చేయలేదుఎందుకు చేయలేదు ప్రభుత్వమే మద్యం షాపులను నియమించింది. అందులో నాసిరకం మందులు బూమ్ బూమ్ అంటూ ఆమె తెలిపారు. ఆ మద్యం తాగి ఎంతోమంది అమాయక ప్రజలు చనిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అదేవిధంగా పాలకపక్షం ప్రతిపక్షం ఇద్దరూ నరేంద్ర మోదీకి ఊడిగం చేస్తున్నారన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రత్యేక హెూదా తీసుకువస్తానని తెలిపాడు. ప్రత్యేక హెూదా ఏమైందని ఆమె ప్రశ్నించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ హామీ అయినా నెరవేర్చాడా అని ఆమె తెలిపింది. చంద్రబాబు నాయుడు బహిరంగంగానే బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం రహస్యంగా ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. వైయస్ వివేకానంద రెడ్డిని అతి దారుణంగా చంపిన వ్యక్తిని ప్రక్కన పెట్టుకుని తిరగడం సిగ్గుచేటు అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ నేను షర్మిల అని ఆమె తెలిపారు. ఆయన పాలన రావాలంటే మరల కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మన బీవీఎం శివశంకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన లక్ష్యం అన్నారు. రాహుల్ గాంధీప్రధాని అయితేమన ఏపీ రాష్ట్రానికిపది సంవత్సరాలు ప్రత్యేక హెూదావస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోని మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నీ ఇందులో వృద్ధులకు మహిళలకు నెలకు 4వేలు రూపాయలు పెన్షన్ వస్తుందన్నారు. వికలాంగులకు 6వేలు రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంత సంవ త్సరానికి లక్ష రూపాయలు ఒక కుటుం బానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా పేద ప్రజల ఇల్లు నిర్మాణం కోసం 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులను డీఎస్సీ పేరుతో మోసం చేశారన్నారు. కరెంటు చార్జీలు 7 సార్లు పెరిగాయి అన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ అన్నీ పెరిగాయి. బటన్ నొక్కితే మీ ఖాతాల్లో నగదు పడిందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఖాదర్బాషా, పై రోజ్, ఎమ్మెల్యే నాగరాజా, దొరస్వామి, సుబ్రహ్మణ్యం, రవీంద్రారెడ్డి, ఈనాయకుల్లా, సుధాకర్, కరుణానిధి, ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెండింగ్ కేసులు త్వరగా పరిశీలించి పరిష్కరించాలి : చిత్తూరు జిల్లా ఎస్పీ

**ఎస్ఆర్‌పురం పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**

ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్: ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్‌ను చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ సిబ్బంది పని తీరు ముఖ్యమైన కేసులు కేసు డైరీ వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిశీలించి అరెస్టు కానీ నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. స్టేషన్ తమిళనాడు కు సరిహద్దు ప్రాంతం కాబట్టి అక్రమ మద్యాన్ని సరైన ఆధారాలు లేని నగదును పరిశీలించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.



# ప్రజలకు మేలు జరగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి : ఎమ్మెల్యే సంజీవయ్య

**నాయుడుపేట మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రారంభమైన ఎన్నికల ప్రచార యాత్రలో వైకాపా పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిమానులతో కలిసి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. నాయుడుపేట పరిసర మండలాలైన పెళ్ళకూరు, దొరవారి సత్రం, ఓజిలి, మొదలగు మండలాల నుంచి కిలివేటి సంజీవయ్య అభిమానులు వైకాపా కార్యకర్తలు భారీగా చేరుకుని ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచారం దారి పొడవునా అడుగడుగునా బాణాసంచాలతో నాయకులపై పూల వర్షాలు కురిపిస్తూ కార్యకర్తలు తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మధ్యలో గురుమూర్తి ప్రజలకు అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లో తమను మరొక్కసారి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలనను చూసి ఆదరించాలని. మీ కుటుంబంలో మేలు జరిగి ఉంటే వైసీపీకి వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నేడు రాష్ట్రంలో పేద కుటుంబాలలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోందని, రైతులకు అన్ని విధాల ఆదుకుంటుందోని, మహిళలకు పెద్దపీట వేస్తుంటే ప్రతిపక్షాల వారికి వణుకు పుడుతుందని అందుకే జగనన్నపై దాడులు నెరవేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఎన్ని పార్టీలు ఏకమైన ప్రజాధారణ ఉన్న ముఖ్యమంత్రికి ఏమి జరగదని ఆయన దోషం పలికారు. ఎంపీగా గురుమూర్తిని ఎమ్మెల్యేగా నన్ను ఆదరించి ఆశీర్వదించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి. ఏఎంసీ చైర్మన్ తమ్మిరెడ్డి జనార్దన్ రెడ్డి. వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. టిఎంఆర్ గ్రూప్ అధినేత వైసీపీ సీనియర్ నాయకులు తమ్మి రెడ్డి మోహన్ రెడ్డి. మాజీ ఎంపీసీసీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి. వైసిపి జిల్లా కార్యదర్శి సచివాలయ రూరల్ కన్వీనర్ ఒత్తూరు కిషోర్ యాదవ్. తిరుపతి జిల్లా మైనారిటీ సెక్రటరీ షేక్ జిలాని కింగ్స్ డే ట్రైలర్. మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. మండల అధ్యక్షురాలు కురుగొండ్ల ధనలక్ష్మి. సంజీవన యువసేన అధ్యక్షు పొట్లపూడి రాజేష్. వైసిపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. వైసీపీ నాయకులు బైన మల్లికార్జున్‌రెడ్డి, కాంట్రాక్టర్ అన్నమేటి చంద్రరెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రత్నశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు వైసీపీ నాయకులు షేక్ రఫీ, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు షేక్ రహంతుల్లా, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.

మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# సూళ్లూరుపేట నియోజకవర్గంలో శాంతి భద్రతలు ఉన్నాయా?

**పోలీసులకు నెలవల సూటి ప్రశ్న. ...ఇకనైనా శాంతి భద్రతల పట్ల దృష్టి సారించాలని సూచన.**



**నాయుడుపేట (మేజర్‌న్యూస్) :** గత కొంతకాలంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా దెబ్బతిన్నదని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తపరిచారు. తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతం నుంచి ప్రశాంత నియోజకవర్గంగా పేరుగాంచిన సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత కొంతకాలంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అరాచకాలతో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. అక్రమ మార్గాలలో సంపాదన అధ్యాయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సాగిస్తున్న దోపిడీలో వారిలో వారే కలహించుకుంటూ ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించవలసిన పోలీసులు ఉదాసీన వైఖరి అవలంబించడం దారుణమని ఇందుకు నాయుడుపేట డిఎస్పీ బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. గత ఐదు సంవత్సరములుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్యాయాల పట్ల ఉదాసీన వైఖరి అవరంబించిన పోలీసులు ఇకనైనా మేల్కొని కఠిన వైఖరిని అవలంబించాలని ఆయన కోరారు. ఇసుక మట్టి గ్రావెల్ తవ్వకాలలో వస్తున్న విభేదాల కారణంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడానికి దళితులను ఉపయోగించుకోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇందుకు ఉదాహరణగా గతంలో మోదుగులపాలెం గ్రామంలో మట్టి తరలింపులో తేడాలు రావడంతో ఒకరిపై ఒకరు ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టుకున్న నాయకుల పట్ల కఠిన వైఖరి అవలంబించి ఉంటే నిన్న సూళ్లూరుపేటలో మళ్లీ గొడవలు జరిగేవి కావని ఇప్పటికైనా పోలీసులు మేల్కొని సూళ్లూరుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి తన పార్టీ శ్రేణులను రెచ్చగొట్టి చంద్రబాబు సభలకు వివాదం కల్పించాలని ప్రయత్నించడం దారుణమని అటువంటి ప్రయత్నాలను తెలియజేసే పార్టీ శ్రేణులు అడ్డుకుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ పెళ్ళకూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం సెక్రటరీ కే శివకుమార్, తిరుపతి జిల్లా తెలుగు యువత కార్యదర్శి అవధానం సుధీర్, మరియు నాయుడుపేట పెళ్ళకూరు ఓజిలి దొరవారిసత్రం మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ద్వారా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి

**శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా బుధవారం 21వ వార్డు నుండి 24వ వార్డ్ వరకు ఎన్నికల ప్రచారం శాసనసభ్యులుబియ్యపు మధుసూదన్ రెడ్డి నిర్వచరు , 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 6 వవార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి,లోకేష్ యాదవ్,పగడాల రాజు, వయ్యాల కృష్ణ రెడ్డి,చిట్టివెలు జయ గోపాల్,తిరుకాల మల్లికార్జున గౌడ్, నాని,శివకుమార్ యాదవ్, జిలాని భాష,,బావాజీ,గౌస్ బాషా,సుమతి, ధనలక్ష్మి, పెరుమాళ్,చిర్రీ నాగేశ్వరరావు,కంచి గురవయ్య,బాల,షఫీ,జబ్బార్, శేఖర్ ,సాయి,షబ్బీర్,మురళి యాదవ్, మీర్జా, ఉదయతుల్లా,చంద్ర, ప్రసాద్, అనిల్,మహేష్, శివ, శరవణ, ఆశాకిరణ్,జి విజయ్ కుమార్ రెడ్డి,సురేష్ ,మనీ, కొల్లు వరలక్ష్మి, మైలాపూర్ లోకేష్, చంద్రశేఖర్, మున్నా,భక్తి ,అఖిల్, గిరి, కుమార్,వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ సిరాజ్ భాష, గోర,ఫజల్,,పటాన్ ఫరీద్,కొల్లూరు హరి నాయుడు, యుగంధర్ రెడ్డి,కంట ఉదయ్ కుమార్,గరికపాటి చంద్ర,పుట్టం రాజ,శారద, కొట్టే శరవణ, అమర్, పశాల కృష్ణయ్య,అబ్బు,సాగిరా బి, షర్మిల ఠాగూర్, ప్రమీలమ్మ ,భాస్కర్ ముదిరాజ్,మున్నా, జయా శ్యామ్, సుధాకర్,పులిరామచంద్ర, పసల సురేష్, హంస మనోహర్, ఉత్తరాజ చంద్ర,పంతులు, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,శ్రీవారి సురేష్,కామీ వెంకటేశ్వర్లు, బాల ,దాము,అట్లా రమేష్, పలమంగళం రవి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే టిడిపి లక్ష్యం



**కోట,మేజర్ న్యూస్ ...** బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టిడిపి ఆవిర్భవించిందని ఆ పార్టీ బీసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కోట మండలం గూడలి పంచాయితీ ప్రకాశం కాలనీ లో "జయహొ బీసీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తీగల సురేష్ బాబు మాట్లాడుతూ బీసీలకు అండగా నిలిచేది టిడిపి ఒక్కటేనని గుర్తు చేశారు. జయహొ బిసి సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి బిసి డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. మే 13వ తేదీ జరుగు ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. బీసీ లందరూ ఐకమత్యంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ఓటర్లకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కందల బాలకృష్ణ యాదవ్, చాపల శ్రీనివాసులు, పాదర్తి కోటారెడ్డి, పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** ఏపీ స్టేట్ పోలీస్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు, దిశా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి కుమారుడు చరణ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుయా హాస్పిటల్ వద్ద రోగులకు పేదలకు 2500 మందికి వెజిటబుల్ బిర్యాని, పెరుగన్నం, స్వీట్ కేసరి, అలాగే కొంకా వీధి సాయిబాబా ఆలయంలో సుమారు 150 మందికి భోజనాన్ని, అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి భార్య మధుమతి పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగా నేడు పేదలకు అన్నదానం చేశామని తెలిపారు. తన కుమారుడు చరణ్ రెడ్డి కోరిక మేరకు అన్నదానం చేసినట్లు తెలిపారు. చరణ్ రెడ్డికి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, దిశా డి.ఎస్.పి, శుభాకాంక్షలు తెలియజేసి అన్నదానం చేసిన శంకర్ రెడ్డిని అభినందించారు.

# కిలివేటి సంజీవయ్య హ్యాట్రిక్ విజయం తథ్యం.

**నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి.**



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేసి సూళ్లూరుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి లు ఆశాభావం వ్యక్తపరిచారు. సోమవారం నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవ య్య, ఎంపి మద్దిల గురుమూర్తి ప్రారంభించిన ఎన్నికల ప్రచార యాత్రలో పాల్గొనేందుకు వారు తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి నివాసం నుండి సుమారు వెయ్యి మందితో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. నాయుడుపేట పట్టణంలోని విజయ గణపతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జరిగిన ఎన్నికల ప్రచార యాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా వైసిపి విజయాన్ని ఆపలేవన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. ప్రతిపక్ష కూటమి ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు వైసిపి వైపే ఉ న్నారని, సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య హ్యాట్రిక్ విజయం సాధిస్తారన్న ఆశా భావం వ్యక్తం చేశారు. వారి వెంట టి ఎం ఆర్ గ్రూప్స్ అధినేత తంబిరెడ్డి మోహన్ రెడ్డి,వైసిపి నా యకులు తంబిరెడ్డి మధుసూదన్ రెడ్డి, తంబిరెడ్డి సురేష్ రెడ్డి,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నాగిరెడ్డి ప్రవీ ణ్ కుమార్ రెడ్డి,డక్కిలి కృష్ణయ్య, పట్టుకోట రఘు, ఆనంద్ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సిపాయి ఆధ్వర్యంలో టిడిపి నుండి వైసీపీలోకి వలసలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వాగివేడు పంచాయితీ యల్లంపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు రష్ అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎల్లంపల్లి గ్రామస్తులు పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ వైసిపి కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్నిఅభివృద్ధి పథంలో నడిపిస్తున్న మదన్న ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి పార్టీలొ చెరడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాలతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో



మరోసారి సీఎంగా జగనన్నను అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న మదన్నను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన కోరారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** చంద్రబాబు తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ తమ్ముడు నిధి అన్నారు. కార్వేటినగరం మండలం కోటార్వేడు పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సెక్స్ పథకాలపై అవగాహన కర పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్నారు, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపీ ఎమ్మెల్యేల అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, భద్రరాజు, ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావు బృందం పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలతో ప్రయాణికులు జాగ్రత్త



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా సోమవారం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు అగ్ని ప్రమాద నివారణ చర్యల గురించి శ్రీకాళహస్తి ఫైర్ సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా కరపత్రలను పంచి దట్టమైన పొగలు వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డెమో ద్వారా తెలిపారు, ఈకార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి నాగే శ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా ... ఎన్నికల ప్రచారంలో గాలిబాను





**పుత్తూరు, మేజర్ న్యూస్:**రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఓటర్లను విజ్ఞప్తి చేశారు సోమవారం నగరి మున్సిపాలిటీ పరిధిలోని ఏకాంబర కుప్పంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో నగరి తీవ్రంగా నష్టపోయిందని, ముఖ్యంగా మరమగ్గ కార్మికులు అనేక కష్టాలు పడ్డారని రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మరమగ్గ కార్మికులకు తెలుగుదేశం అండగా వుంటుందని ఓటర్లకు తెలిపారు.

**వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరికలు...**పుత్తూరు రూరల్ మండలం పైడిపల్లి కు చెందిన ఎ.క్రిష్ణ మూర్తి తన అనుచరులతో కలిసి వైసీపీ ను వీడి తెలుగుదేశం లో చేరారు..వారికి పార్టీ కండువాలు వేసి అలాగే పుత్తూరు రూరల్ మండలం నేసనూరు పంచాయితీ నుండి 20 మంది వైసీపీ ను వీడి తెలుగుదేశం పార్టీ లో చేరగా పుత్తూరు రూరల్ మండలం టిఆర్ కండ్రిగ లో వైసీపీ కు భారీ షాక్ టీ ఆర్ కండ్రికలో టిఆర్ కండ్రిగ %ూూాఔ% కు చెందిన 100 మంది

అధికార వైసీపీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు..వీరికి పార్టీ కండువాలు వేసి గాలి భాను ప్రకాష్ ఆహ్వానించారు. వీరందరికీ పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాకాడులో ఎమ్మెల్యే,యంపి అభ్యర్థుల రోడ్ షో



**వాకాడు మేజర్ న్యూస్...**వాకాడు లో సోమవారం సాయంత్రం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళి, తిరుపతి యం పి అభ్యర్థి డాక్టర్ మద్దెల గురుమూర్తి, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి లు రోడ్ షో నిర్వహించారు. వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ నుంచి వాకాడు గ్రామం మీదుగా బి సి కాలనీ గొల్లపాలెం వరకు రోడ్ షో సాగింది. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశం లో ఏ రాష్ట్రం లో లేని విదంగా ప్రజలకుమన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తూ న్నారన్నారు.తిరిగి మరల జగమోహన్ రెడ్డి ని సి యం గా చెయ్యాలంటే మన పార్టీ ఎమ్మెల్యే, యం పి అభ్యర్థులు మేరీగ మురళి, డాక్టర్ మద్దెల గురుమూర్తి లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, నేదురుమల్లి రంజన్ రెడ్డి, హిమ కుమార్ రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,రౌతు రామకృష్ణ, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,వి వి రమణయ్య, వాకాటి నాగభూషణమ్మ,గూడూరు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 వరకు వచ్చిన క్లైయిములను 22 వ తేదీ లోపు పరిష్కరించాలి

**తిరుపతి మేజర్ న్యూస్** ఓటర్ల జాబితాకు సంబంధించి ఈ నెల 14 వ తేదీ వరకు వచ్చిన ఫారం -6 క్లైయిములు , ఫారం 8లో చిరునామాల మార్పు కొం^కు సంబందించి వచ్చిన క్లైయిములను సంబందిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ఈ నెల 22 వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి జి ల్లాలోని ఈ.ఆర్.ఓ, ఎ.ఈ ఆర్.ఓ లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబందించి ఈ నెల 14 వ తేదీ వరకు వచ్చిన ఫారం-6, ఫారం 8 లో చిరునా మా ల మార్పు కొరకు వచ్చిన క్లెయి ములను 22 వ తేదీ లోపు పరిష్కరించాలని అన్నారు. తదనుగుణంగా ఎన్నికల నామినేషన్లు ఆఖరు తేది 25 నాటికి ఇంటిగ్రేటేడ్ ఓటర్ల జాబితా సిద్ధం కావాల్సి ఉంటు ందనీ కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలోకి వలసలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలోకి సోమవారం వివిధ పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 400 మంది టీడీపీ లో చేరారు, వారికిశ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు,వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు తొట్టంబేడు మండలం, చిలకావారి కండ్రిగ గ్రామం నుంచి దినేష్, చంద్ర, శ్రీను, పెంచులయ్య, మునిరాజా, కృష్ణయ్య, శ్రీను, వెంకటేష్, శంకర్, గోపాల్, బాబు మరియు 30 మంది టీడీపీలో చేరారు. ఏర్పేడు మండలం,కొత్త వీరా పురం దనం జ యులు నాయుడు, నాగారాజు నాయుడు గారి ఆధ్వ ర్యంలో చేరిన వారు కొత్త వీరాపురం సర్పంచ్ చంద్రకళ, రామదాసు, వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, రంగయ్య, వె ంకటముని, అమరామయ్య, మురళి, పరుశురాం, చెం చయ్య, బత్తయ్య, శ్రీనివాసులు, రవి, ధర్మారెడ్డి, చంద్ర య్య, రమేష్, గణేష్,కొండారెడ్డి, చెంగాల్ రాయులు, మోహన్, ప్రసాద్ మరియు 300 మంది టీడీపీలో చేరారు. రేణిగుంట మండలం ,గాజుల మండ్యం గ్రామం నుంచి గాజులమండ్యహరిజనవాడ నుంచి ఉమాదేవి, సుభద్రమ్మ, వెంకటమ్మ, ధర్మయ్య, యోకేష్, సోని, విజ యమ్మ, హరి కోమలి, సరిత, మునెమ్మ మరియు 35 మంది మరియు 50 మంది టీడీపీ లో చేరారు, తెలుగు దేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొ జ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కో సం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణపై సుగుణమ్మ సమావేశం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో అధికార పార్టీ ఎదుర్కొనే విధంగా కూటమి అభ్యర్థి విజయంగా పనిచేయాలని సుగుణమ్మ సూచించారు. ఈ సమావేశంలో నగర టిడిపి అధ్యక్షులు మట్టికుంట శంకర్ నారాయణ, నగర పరిధిలోని 10 డివిజన్లో టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆరని గెలుపే లక్ష్యం

**తిరుపతి రవాణా మేజర్ న్యూస్ :** స్థానిక 34 వార్డులో తెలుగుదేశం బిజేపీ బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు శింగం శెట్టి సుబ్బరామయ్య ఇంటికి . వచ్చారు. సింగంశెట్టి సుబ్బరామయ్య ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు ని గౌరవంగా శాలువా కప్పి గజమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలుగుదేశం సీనియర్ నాయకులు డాక్టర్ బి ఎల్ సంజయ్ 34 క్లస్టర్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ 34 వ వార్డు యూనిట్ ఇంచార్జ్ ఎల్ఐసి సురేష్ కుమార్ సురేంద్ర రాజు , తిరుమల కేశవులు, పొన్నెప్ప, వార్డు అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, ప్రకాష్ మరియు జనసేన నాయకులు హరి తెలుగుదేశం జనసేన నాయకులు కలసి మార్పు కోసం తమ అమూల్యమైన ఓటును గాజు గ్లాసుపై వేసి జనసేన అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం నాయకులు జనసేనా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు...వైస్ ఎంపీపీ ప్రభాకర



**సోమల,మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాలతో ప్రతి పేద వాణి ఇంట వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ ఎంపీటీసీ సభ్యులు రమణయ్య,మాజీ సర్పంచ్ శ్రీరాములు,రమణ అన్నారు .మంగళవారం మండల కేంద్రంలోని నెలుకూరి వారిపల్లె, భారతం మిట్ట వడ్డి పల్లె,గన్నావారిపల్లె, నీలావారిపల్లె గ్రామాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి అర్హత ఒక్కటే ప్రామాణికంగా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా గుమ్మం ముంగిటకే సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు.ఇచ్చిన హామీలను 100 శాతం పూర్తి చేసిన ఘనత దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా కరొనా లాంటి విపత్తర పరిస్థితులలో కూడా నెరవేర్చి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదుగుదలకు సీఎం జగనన్న కృషి చేశారని తెలిపారు .నియోజకవర్గ అభివృద్ధిని మునుపు ఎన్నడూ జరగని విధంగా నిరంతరం కృషి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని మళ్లీ అఖంధ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి





ఒక్కరిపై ఉందని తెలిపారు.అనంతరం గడప గడపకు వెళ్లి వారికి అందిన లబ్దిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ వసంతమ్మ,సచివాలయ కన్వీనర్లు ఐలా సూరి,అడుసుపల్లె సురేంద్ర,మల్లికార్జున రెడ్డి,కుమార్ రాజ,వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజా రెడ్డి, నేతలు బెంగుళూరు సాంబయ్య, కాలనీ శ్రీరాములు, ఆటో ప్రసాద్,షాహీద్,సుబ్రహ్మణ్యం, కాలనీ బాలాజీ,శ్రీకాంత్, గురు ప్రసాద్,శెట్టివారి నాగరాజ,రాంబాబు,వసీం,జుబేర్,గోపి,ఐలా నాగేంద్ర ,ఎలిట్రిషన్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

**- డి ఆర్ ఓ పెంచల్ కిషోర్**

**తిరుపతి మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు సైతం తమ ఓటుహక్కును అవరోధ రహితంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ నందు డి ఆర్ ఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు హోమ్ ఓటింగ్ కు అవరోధ రహిత ఓటింగ్ ఏర్పాట్ల పై జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా లోని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు సైతం సార్వత్రిక ఎన్నికలు-2024 సందర్భంగా తమ ఓటు హక్కును అవరోధ రహితంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ర్యా%శీ%ప్ లు, రైలింగ్, వీల్ చైర్లు, అంధులకు బ్రెయిలీ బ్యాలెట్ పేపర్లు మొదలగు సదుపాయాలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. పోలింగ్ స్టేషన్ కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకువడానికి తగిన రవాణా సదుపాయానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభా వంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వై.శ్రీనివాస్, మెప్మా పిడి రాధమ్మ, డి ఎం అండ్ హెచ్ శ్రీహరి, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి ఆలయ ప్రాంగణలో యూనియన్ బ్యాంకు ఏటీఎం ప్రారంభం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నాలుగవ గేటు వద్ద సోమవారం యూనియన్ బ్యాంకు ఏటీఎం ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నాలుగవ గేటు వద్ద యూనియన్ బ్యాంకు ఏటీఎం ప్రారంభిస్తున్నామన్నారు. ముక్కంటి భక్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్, డీజీఎం గాలి రాంప్రసాద్, శ్రీకాళహస్తి యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజరు అంకెం హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్వీ యూనివర్సిటీ సీఐ మురళీమోహన్ రావు కోరారు. ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో బిఎస్ఎఫ్ పోలీసులు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు ఈస్ట్ సబ్ డివిజన్ ఎస్‌వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ మురళీమోహన్ రావు ఆధ్వర్యంలో ఎస్సై రామాంజనేయులు, బిఎస్ఎఫ్ ఎస్సై జి.సి.ఘోష్ కోమల్ రెడ్డి జంక్షన్, బండారు ఆంజనేయ స్వామి కాలనీ, రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డు, న్యూ బాలాజీ కాలనీ, ఎస్.కే.డి నగర్, 100 అడుగుల రోడ్ మీదుగా శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ జంక్షన్ వరకు ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో బిఎస్ఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్ఐ కృష్ణమ్మ అన్నారు. సోమవారం మండలంలోని అనుప్పల్లిలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు వేయాలని తెలిపారు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉంటుందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సిద్ధయ్య, విఆర్ఏ గీత, సచివాలయ సిబ్బంది బిఎల్వోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 132 మంది వలంటీర్ల రాజీనామా

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని 11 సచివాలయ పరిధిలోగల 132 మంది వలంటీర్లు తమ రాజీనామాలను ఎంపీడీవో ప్రత్యూషకు సోమవారం అందజేశారు. 11 సచివాలయాల్లో 172 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. అందులో 132 మంది రాజీనామా చేశారు. ఇందులో అనుప్పల్లి 16, కెకెవీపురం 5, సి కాలే పల్లి 16, మిట్ట కండ్రిగ 12, నెత్తకుప్పం 15, గంగిరెడ్డిపల్లి 14 నడవలూరు 6, నెన్నూరు 13, సొరకాయల పాలెం 10, రామాపురం 12, కుప్పంబాదూరు 13 మంది ఉన్నారు. ఇకపై జగనన్న చేసిన మేలు ప్రజల్లోకి తీసుకెళ్లి జన సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు.

# మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్ష

**- ప్రసార మాధ్యమాల్లో రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి**

**- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి మేజర్ న్యూస్:** ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా ప్రసార మాధ్యమాల్లో రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమా ర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు కలెక్టర్ చైర్ పర్సన్ ఎంసిఎంసి హోదాలో మీడియా సర్టిఫి కేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా ప్రసార మాధ్యమాల్లో రాజకీయ పార్టీల ప్రకట నలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసేందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు ఏడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ సదరు ప్రచార అంశాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉన్నచో అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొందిన తరువాతనే ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 258 ప్రతికూల వార్తలు పత్రికల్లో రాగా అందులో 251 వాటిపై చర్యలు తీసుకోవడం జరిగిందనీ, ఇప్పటి వరకు అందిన రాజకీయ పార్టీల ప్రకటనలకు, ప్రచార కంటెంట్‌కు 19 వాటికి ముందస్తు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. టెలికాస్ట్ సర్టిఫికేట్ పొందిన తరువాత మాత్రమే టీవీ/కేబుల్/రేడియో /ప్రచార వాహనాల్లో ప్రకటనలు ఇవ్వాల్సి వుంటుందని, టెలికాస్ట్ సర్టిఫికేట్ లేని ఎన్నికల ప్రకటనలు ఎవ్వరూ ప్రదర్శించరాదన్నారు. ప్రింట్, మీడియాలో ప్రచురింపబడిన, ఎలక్ట్రానిక్ మీడియా లో టెలిక్యాస్ట్ అయిన వార్తలను మీడియా సర్టిఫికేషన్ ఎయిడ్ న్యూస్ పై నిరంతర నిఘా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి మెంబర్ సెక్రెటరీ బాల

# పోలీసుల తనిఖీల్లో రూ.31.5 లక్షల స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఎస్పి కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాలతో పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం తిరుపతి ఈస్ట్ డి.ఎస్.పి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ మహేశ్వర్ రెడ్డి తిరుపతి చాపల మార్కెట్ వద్ద ముందస్తు సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం మార్గం నుండి లీలామహల్ కూడలి వైపు వస్తున్న ఈకో కారును ఆపి తనిఖీ చేయగా అందులో నల్ల బ్యాగులో ఉంచిన లెక్కలు(రసీదులు) లేని నగదు రూ. 31 లక్షల 50 వేల రూపాయలు గుర్తించామని సిఐ తెలిపారు. రేణిగుంట ప్రాంతానికి చెందిన పి.రెడ్డిబాషా, తిరుపతి ఖాదీ కాలనీకి చెందిన జి. ఉదయ భాస్కర్ ను ప్రశ్నించగా పట్టుబడిన నగదుకు సంబంధించి ఎటువంటి రసీదులను చూపించలేదన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున నిర్ణయించిన పరిమితికి మించి నగదు రవాణా చేయడం వలన సదరు వ్యక్తుల నుండి పంచాయతీ దారుల సమక్షంలో ఆ నగదును సీజ్ చేశామన్నారు.



## కేంద్ర బలగాల కవాతు

**సోమల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఎస్ఐ వెంకట నరసింహులు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్ఐ చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రజల్లో భయాందోళన పోగొట్టేందుకే కవాతు నిర్వహించినట్టు చెప్పారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి - తిరుపతి ఎంపీ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి మండలం వేడాం పంచాయతీ వేడాం, హరిజనవాడ, అరుంధతీవాడ, ఎస్.టీ కాలనీ గ్రామాలలో జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ఎన్నికల ప్రచారం చేసిన ఎంపీ గురుమూర్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 30 సంవత్సరాలు లేని అభివృద్ధి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసి చూపించారు, దేవుడు ఊరేగించే కొండ చుట్టూ రోడ్డు, నాలుగు మాడ వీధులలో భూగర్భ విద్యుత్, శ్రీకాళహస్తి నుంచి పల్లం వరకు డబుల్ రోడ్ ఇలా మన నియోజకవర్గంలో ఎన్నో అభివృధి పనులు మన ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేశారు, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మన జగనన్న ప్రతి ఒక్క సంక్షేమ పథకం మహిళల కాతలోనే వేస్తున్నారు, అక్కచెల్లెమలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలు రుణాలు మాఫీ చేశారు, మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తీస్కొనివచారు, మహిళల అభివృధి కోసం పాటుపడిన జగనన్నకు ఓట్ ఓసి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని అన్నారు. ఇప్పుడు ఎనికలు అన్నగా ప్రతి ఒక్క పార్టీ వాలు ప్రజల వద్దకు వచ్చి మీకు ఎ సమస్య ఉన్న పరిష్కారిస్తమని కపట ప్రేమ చూపిస్తున్నారు, ఈ నాలుగు సంవత్సరాలు అదే నాయకులు ఏమైపోయారు మీరు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందుగా కోరుచున్నాను అని అన్నారు. గెలిచినప్పటి నుంచి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు

